Follow: @mahaadaily
31-12-2025
# మహా పత్రిక
బుధవారం, హైదరాబాద్
సంపుటి- 22 సంచిక- 352 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



తిరుమలలో సీఎం రేవంత్ దంపతులు 02




# 2025 : సత్యం నిలిచిన సంవత్సరం

"కాలం మారుతుంది...
కానీ నిజాన్ని వెతకాల్సిన బాధ్యత
మాత్రం మారదు.

2025
ప్రజాస్వామ్యానికి పరీక్షగా నిలిచిన
సంవత్సరం.
దేశంలో రాజకీయ అశాంతి,
దేశ సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు,
ప్రజల నమ్మకంపై ఎన్నో ప్రశ్నలు...

ఈ నేపథ్యంలో
పత్రిక పాత్ర నినాదాలు చేయడం కాదు,
నిజాన్ని నిలబెట్టడం.

మహాపత్రిక
వార్తల వెనుక ఉన్న కారణాలను
వెతికింది.
భయాన్ని కాదు — వాస్తవాన్ని
చూపించింది.

దేశ సరిహద్దుల్లో
యుద్ధ మేఘాలు గర్జించిన వేళ,
భారత్—పాక్ మధ్య ఉద్రిక్తత
భయంగా మారబోయిన క్షణాల్లో
భయాన్ని పంచలేదు...
వాస్తవాన్ని పంచాం.

తెలంగాణ రాజకీయాల్లో మార్పులపై
ఊహలు కాదు — విశ్లేషణ అందించింది.

జూబ్లీహిల్స్ ఎన్నికల శబ్దం నుంచి
గ్రామపంచాయతీ మౌన నిర్ణయాల
వరకూ,
ప్రజల స్వరమే మా దిక్సూచి.

బీఆర్ఎస్‌లో కల్లోలం,
కవిత సస్పెన్షన్ వంటి ఘటనల్లో
మేము సంచలనం వెతకలేదు.
సంచలనాల వెనుక దాగిన
నిజాన్ని మాత్రమే వెలికి తీసాం.

"నిజం ఎప్పుడూ శబ్దం చేయదు...
కానీ అది కాలాన్ని మార్చేస్తుంది."

ప్రభుత్వ పథకాల విజయాల్లో
మేము ఆనందాన్ని చూశాం.
లోపాల్లో
మేము నిరాశను కాదు —
బాధ్యతను చూశాం.

ప్రశంసలో నిజాయితీ,
ప్రశ్నలో బాధ్యత
ఇవే మా సంపాదకీయ ధర్మం.

టెక్నాలజీ వేగంగా పరిగెత్తిన ఈ
కాలంలో,
బిలియనీర్స్ సంఖ్య పెరిగిన ఈ
ప్రపంచంలో,
టెక్నాలజీ, సంపద, భవిష్యత్తు
ఈ మూడింటి మధ్య సామాన్యుడి
స్థానం
మా కథనాల కేంద్రంగా నిలిచింది.

అక్షరం ఆయుధం కాదు,
కానీ అది మేల్కొలుపు.
సత్యం అరవదు,
కానీ అది కాలాన్ని లిఖిస్తుంది.

2025లో
మహాపత్రిక
కాలాన్ని రాసింది...
రేపటికి అర్థం చెప్పింది

స్వాగతం రేపటికి...
వీడ్కోలు 2025

-కంది రామచంద్రారెడ్డి
ఎడిటర్







# రాష్ట్రంలో తగ్గిన నేరాలు

- పెరిగిన నమ్మక ద్రోహం కేసులు
- లొంగిపోయిన 509 మంది మావోయిస్టులు
- 14 వేల ఉద్యోగాలకు త్వరలోనే లైన్ క్లియర్
- వార్షిక నేర సమీక్షలో డీజీపీ శివధర్ రెడ్డి



02

# హరీష్ రావుకు ప్రమోషన్

- డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నియామకం
- హరీష్‌తో పాటు సబితా ఇంద్రారెడ్డి, తలసానిలకు ఉపనేతలుగా బాధ్యతలు
- మండలి ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి
- ప్రకటించిన కేసీఆర్



హైదరాబాద్, మహా : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ కార్యక్రమాల్లో స్పీడు పెంచారు. పార్టీ శాసనసభాపక్ష ఉపనేతగా హరీష్ రావును నియమించారు. ఈ నియామకం ద్వారా పార్టీలో తాను హరీష్ కు ఇస్తున్న ప్రాధాన్యం స్పష్టం చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో ఇకపై వేగం పెరుగుతుందని సంకేతాలిచ్చారు. మిగతా 2లో



# ప్రణాళికాబద్ధంగా హైదరాబాద్ అభివృద్ధి

- చెత్త.. గుంతలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- జోనల్ కమిషన్లకు పునర్వ్యవస్థీకరణ లక్ష్యాలు వివరించిన సీఎం రేవంత్

02

# హరీష్ రావుకు ప్రమోషన్

మొదటిపేజీ తరువాయి



మరోవైపై కవిత కొంతకాలంగా హరీష్ పై చేస్తున్న ఆరోపణలకు ఈ నియామకం ద్వారా కేసీఆర్ సమాధానమిచ్చారు. గులాబీ పార్టీ అధ్యక్షుడు, అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య నాయకులను డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లుగా ప్రకటించారు. అసెంబ్లీలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను ప్రకటించారు. వీరు అసెంబ్లీలో పార్టీ ప్రతినిధుల సహకారం, సభలో పార్టీ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. మండలిలో బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించనున్నారు. శాసనమండలిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, సభ్యులను సభలో సక్రమంగా వ్యవహరించేలా చూసుకోవడం వీరి బాధ్యతగా నిర్ణయించారు. పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్ వ్యవహరిస్తారు. విప్ బాధ్యతలు సభలో సభ్యుల హాజరు, అధికార పార్టీ నేతల ప్రతిస్పందనలను సమీక్షించడం, పార్టీ విధానాలను అమలు చేయడం వంటి కీలక అంశాలను కవర్ చేయనున్నారు. కేసీఆర్ తన అసెంబ్లీ నాయకత్వానికి మద్దతుగా మధుసూదనాచారిని బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా కొనసాగించారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తొలి ప్రతినిధిగా మధుసూదనాచారిని కొనసాగించడం ద్వారా పార్టీ తీసుకునే ముఖ్యమైన నిర్ణయాల అమల్లో కీలకంగా మారనుంది. కేసీఆర్ ప్రకటన బీఆర్ఎస్‌లో సభ్యుల కృషిని ప్రోత్సహించడమే కాకుండా, అసెంబ్లీలో పార్టీ స్థిరత్వాన్ని సుస్థిరంగా ఉంచడానికి దోహదపడుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ మార్పుల ద్వారా సభలో సమన్వయంగా పనిచేయడం, విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి లక్ష్యాలను సాధించగలుగుతారని తెలిపారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లు అందరికీ మార్గదర్శకత్వం అందించడం ద్వారా బీఆర్ఎస్ తెలంగాణ అసెంబ్లీలో మరింత ప్రభావవంతంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు.

# రాష్ట్రంలో తగ్గిన నేరాలు



హైదరాబాద్, మహా : రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 2025 వార్షిక నివేదికను డీజీపీ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతలు కూడా శాంతి భద్రతలు కాపీ ఎలక్షన్స్ అన్ని నిష్పక్షపాతంగా జరిగేలా కాపాడామని డీజీపీ అన్నారు.

**మావోయిస్టుల అరెస్టులు లేవు.. లొంగిపోయింది 509 మంది**

ఈ ఏడాది 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ కి చెందిన వారున్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించామని, 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్‌ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా , తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ గా శిఖా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**మొదటి స్థానంలో తెలంగాణ..**

ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని, మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.

**తగ్గిన సైబర్ నేరాలు**

దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే, తెలంగాణలో 3 శాతం తగ్గాయన్నారు. గత ఏడాదితో పోలిస్తే 2.33% క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు.

**రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్..**

రాష్ట్రంలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్ట్రాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. నమ్మక ద్రోహం కేసులు తెలంగాణలో 23 శాతం పెరిగాయన్నారు. ఐపీసీ సెక్షన్ కింద కేసులు 7.83 % పెరిగాయని.. అలాగే మహిళలపై దాడులు కేసులు 2.90 % పెరిగాయని అన్నారు. 248 మంది మహిళల హత్యలకు గురైయ్యారని తెలిపారు. రేప్ కేసులు 13% తగ్గాయని, కిడ్నాప్‌లు 10% , వేధింపులు కేసులు 9% తగ్గాయని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23% రికవరీ చేసిందని... రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు తెలిపారు.

**ప్రైవేట్ సంస్థల్లో మహిళల భద్రతకు కమిటీలు**

ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని, పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళు లోపు ఉన్న వారు హాజరువుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీం కేసులలోని భూములను రిజిస్ట్రేషన్ చేయొద్దని కోర్టు ఆదేశించిందని డీజీపీ తెలిపారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ కొనవద్దని, అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

**ఐబొమ్మ రవి కేసులో ఏం చేయాలో మాకు తెలుసు**

ఫోన్ ట్యాపింగ్ కేసుతో పాటు ఐబొమ్మ రవి కేసుపైనా స్పందించిన డీజీపీ ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రస్తుతం సుప్రీం కోర్టులో విచారణలో ఉందన్నారు. ఈ కేసులో ఎవరి ప్రమేయం ఉన్నా వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఐబొమ్మ రవి కేసులో ఏం చేయాలో మాకు తెలుసు అని అన్నారు. కోర్టులోనే తేల్చుకుంటానని రవి చెప్పాడని అడుగగా తెల్చుకోని దానికేముందని డీజీపీ సమాధానం ఇచ్చారు. గత ఏడాది 2,34,158 కేసులు నమోదు అయితే 2025 సంవత్సరంలో 2.28,69 కేసులు నమోదయ్యాయని తెలిపారు. బీఎన్ఎస్ కేసులు 2024 లో 1,69,477 నమోదు అయితే 2025లో 1,67,018 కేసులు నమోదు అయ్యాయని ఇవి గతేడాదితో పోలిస్తే 1.45 శాతం తగ్గినట్లు వెల్లడించారు.

**పెరిగిన డ్రగ్స్ కేసులు**

డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని డీజీపీ తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్ట్రాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. నమ్మక ద్రోహం కేసులు తెలంగాణలో 23 శాతం పెరిగాయన్నారు. ఐపీసీ సెక్షన్ కింద కేసులు 7.83 % పెరిగాయని.. అలాగే మహిళలపై దాడులు కేసులు 2.90 % పెరిగాయని అన్నారు. 248 మంది మహిళల హత్యలకు గురైయ్యారని తెలిపారు. రేప్ కేసులు 13% తగ్గిందని, కిడ్నాప్‌లు 10% , వేధింపులు కేసులు 9% తగ్గాయని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23% రికవరీ చేసిందని... రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33% క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు.

**స్పోర్ట్స్ ఈవెంట్లలో సత్తా**

డ్యూటీ మీట్ అండ్ స్పోర్ట్స్ ఈవెంట్లలో తెలంగాణ పోలీసులు తమ సత్తా చాటారని డీజీపీ వెల్లడించారు. జార్ఖండ్ లో నిర్వహించిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో తెలంగాణ పోలీసులు 18 పతకాలతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు వెల్లడించారు ప్రపంచ పోలీస్ ఫైర్ గేమ్స్ లో తెలంగాణ పోలీసులు 10 పతకాలు సాధించారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.

**14 వేల ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్**

రాష్ట్ర పోలీసు శాఖలో ఉద్యోగాల ఖాళీలు భారీగానే ఉన్నాయని డీజీపీ తెలిపారు. దాదాపు 14 వేల పోస్టుల భర్తికి అనుమతించాలని ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందని, త్వరలోనే ఆర్థిక శాఖ నుంచి అనుమతి రానుందని వెల్లడించారు. అనుమతి వచ్చిన వెంటనే రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

**నేర సమీక్షలో డీజీపీ తెలిపిన అంశాలు క్లుప్తంగా....**

రాష్ట్రంలో గతంలో కంటే నమ్మక ద్రోహం కేసులు 23 శాతం పెరిగాయి. 2025లో 173 కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ స్వాధీనం పట్టుబడ్డాయి. సెల్ ఫోన్ చోరీలు భారీగా జరగ్గా.. అందుకు తగ్గట్టుగానే రికవరీల్లో తెలంగాణ స్టేట్ నెంబర్ వన్ లో నిలిచింది. 2025లోనే ఏకంగా ఒక లక్షా 20 వేల సెల్ ఫోన్లను రికవరీ చేసి.. బాధితులకు అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ క్రైమ్ 3 శాతం తగ్గింది. ప్రజల్లో పెరుగుతున్న అవగాహనకు ఇది నిదర్శనం 2024 సంవత్సరంతో పోల్చుకుంటే.. 2025లో మొత్తం నేరాలు 2.3 శాతం తగ్గాయి.

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు 5.68 శాతం పెరిగాయి. ఇదే సమయంలో ఆయా ప్రమాదాల్లో మరణాలు 8 శాతం తగ్గాయి. ఫస్ట్ ఎయిడ్ అవగాహనతో మృతుల సంఖ్య తగ్గుదల అని డీజీపీ తెలిపారు. రాష్ట్రంలో హత్యలు 8.76 శాతం తగ్గాయి అత్యాచారాలు కూడా 13.45 శాతం తగ్గాయి రాష్ట్ర వ్యాప్తంగా దోపిడీలు 27 శాతం తగ్గితే.. ఇదే సమయంలో దొంగతనాలు 9.1 శాతం తగ్గాయి.

మరో షాకింగ్ ఏంటంటే.. దోపిడీలు, దొంగతనాలు తగ్గినా.. నమ్మక ద్రోహం కేసులు ఏకంగా 23 శాతం పెరిగాయి. రాష్ట్రంలో వరకట్నం కోసం మహిళల హత్యలు గణనీయంగా తగ్గాయి. వరకట్న వేధింపుల కేసులు కూడా 2 శాతం తగ్గాయి. షీ టీమ్‌లు అత్యంత యాక్టివ్‌గా చేయటం వల్ల ఇది సాధ్యమైందని డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ కేసులు 9.5 శాతం తగ్గాయి. ఫింగర్ ప్రింట్ నిపుణుల సాయంతో 642 కేసులు ఛేదించారు. 2024 ఏడాదితో పోల్చితే డ్రగ్స్ కేసులు 30 శాతం పెరిగాయి. ఇదే సమయంలో ఇతర రాష్ట్రాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తుంది. ఈ ఏడాది ఈగల్ టీమ్ ద్వారా 173 కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు 7.83 శాతం పెరగ్గా.. మహిళలపై దాడుల కేసులు 2.90 శాతం పెరిగాయి. 2025లో.. 248 మంది మహిళలు హత్యకు గురవ్వగా.. రేప్ కేసులు 13 శాతం తగ్గాయి కిడ్నాప్ కేసులు 10 తగ్గగా.. వేధింపుల కేసులు కూడా 9 శాతం తగ్గాయి తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23 శాతం రికవరీ చేయగా.. దీని విలువ రూ.246 కోట్ల రూపాయలుగా ఉంది. మొత్తం 25 వేల 500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీఫండ్ చేశారు.

# తిరుమలతో సీఎం రేవంత్ దంపతులు



- **వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారి దర్శనం**

తిరుమల, మహా : వైకుంఠ ఏకాదశి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనాలిచ్చారు. సీఎం సతీమణి, కూతురు, అల్లుడు, మనుమడితో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి (శ్రీవారిని) వారిని దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ముక్కోటి దేవతలతో కలిసి ఉత్తర ద్వార దర్శనమిచ్చే శ్రీమహావిష్ణువు దివ్యానుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంట సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# త్వరగా పూర్తి చేయండి



- **బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

హన్మకొండ మహా; షెల్టర్ హోమ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. హన్మకొండ లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆవరణ (మెటర్నిటీ హాస్పిటల్) లో నూతనం గా నిర్మితమవుతున్న పట్టణ నిరాశ్రయుల కేంద్రం (షెల్టర్ హోమ్) పనులను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిర్మిత పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థ వంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం నగర పరిధి లో 2 షెల్టర్ లు అందుబాటు లో ఉన్నాయని ఇది పూర్తి అయితే హాస్పిటల్ అటెండెంట్ తో పాటు సుమారు 100 మంది నిరాశ్రయులకు ఆశ్రయం లభిస్తుందని ఈ పనులను ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేసి పెండింగ్ లో ఉన్న పెయింటింగ్, సానిటరీ,ఎలక్ట్రికల్ పనులను వేగవంతం గా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఈ ఈ రవి కుమార్ టి ఎం సి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించు కుందాం

- **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





వరంగల్ హన్మకొండ మహా; ముందుగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందోత్సాహాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించు కోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంత వంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించు కోనేందుకు పలు సూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ఒ ప్రకటన విడుదల చేసారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసుల తో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్ తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవడం తో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడం తో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటు చేసుకోవాల్సి వుంటుందని సూచించారు. ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లలో నివాసముంటున్న వారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా ఈ వేడుకల వేళ యువత మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమాన తో పాటు జైలు శిక్ష విధించ బడుతుందని తెలిపారు. ముఖ్యంగా వేగంగా వాహనాలు నడపడం, రోడ్లు పై వెళ్ళే వారిని ఇబ్బందికి గురిచేస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని, రోడ్ల పై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రైసిటి తో పాటు, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడు తాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# దైవారాధనతో మానసిక ప్రశాంతత

- **శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి**



వరంగల్ మహా; ముక్కోటి (వైకుంఠ ) ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ బట్టల బజార్ లోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదట ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ అర్చకులు, ఈవో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు ఈవో కలిసి మంత్రిని స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు



సుఖసంతోషాలతో ఉండాలని, అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దేశంలోనే మొదటి స్థానంగా నిలవాలని ఆ కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించానని అలాగే సకల జనులకు శుభాలు జరగాలని మంత్రి ఆకాంక్షించారు. ముఖ్యంగా దైవారాధన మానసిక ప్రశాంతతను ప్రసాదిస్తుందని మంత్రి సురేఖ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ సీనియర్ నేతలు మీసాల ప్రకాష్, మడిపెల్లి కృష్ణ గౌడ్, 28 డివిజన్ అధ్యక్షుడు కురిమళ్ల సంపత్ కుమార్, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రణాళికాబద్ధంగా హైదరాబాద్ అభివృద్ధి

- **చెత్త.. గుంతలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**
- **జోనల్ కమిషన్లకు పునర్వ్యవస్థీకరణ లక్ష్యాలు వివరించిన సీఎం రేవంత్**

హైదరాబాద్, మహా : కోర్అర్బన్ రీజియన్ ఎకానమీ ఏరియా లో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో హైదరాబాద్ నగరాన్ని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. వచ్చే ఐదేళ్లకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని హైదరాబాద్ నగర జోనల్ కమిషనర్లను ఆదేశించారు. నగరాన్ని వివిధ జోన్లుగా పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో కొత్తగా నియమితులైన జోనల్ కమిషనర్లతో ముఖ్యమంత్రి ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్లకు దిశానిర్దేశం చేశారు. "రాష్ట్రం మొత్తం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నాం. హైదరాబాద్ నగర పరిపాలన పట్టాలెక్కించాలన్నది ప్రభుత్వ ఆలోచన. ప్రధానంగా నగరంలో చెత్త నిర్వహణ అత్యంత సంక్లిష్టమైన సమస్య. ఈ సమస్యపై జోనల్ కమిషనర్లు తమ పరిధిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. చెత్త నిర్వహణతో పాటు జోన్ల వారీగా ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్లదే. జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిందే. నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దశల వారీగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలి. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి నగరాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.

**చెత్త కనిపించొద్దు.. గుంతలు కనిపించొద్దు**

నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదు. అలాగే రోడ్లపై గుంతలు కనిపించొద్దు. ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలి. ఎక్కడ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌కు వచ్చే ఫిర్యాదులపై వీలయినంత తొందరగా స్పందించాలి. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రభలకుండా చర్యలు చేపట్టాలి. కోర్అర్బన్ ఏరియాలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలు తీసుకురావాలని నిర్ణయించాం. నగరంలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన తీసుకుంటున్నాం.

**పౌర సేవలకు ఇబ్బందులు రావొద్దు**

ప్రజలకు ముఖ్యంగా జనన మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువ పత్రాల జారీ విషయంలో ఎలాంటి లోటుపాట్లు జరక్కుండా, ఇబ్బందులు కలగకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. ఆన్‌లైన్ సేవల ద్వారా ప్రజలకు పారదర్శక సేవలు అందించాలి. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అపార్ట్‌మెంట్ అసోసియేషన్‌లతో అనుసంధానం ఉండేలా కమ్యూనికేషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి. హైడ్రా , జీహెచ్ఎంసీ , వాటర్ వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి మొదలు పెట్టాలి. నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలి. కోర్ అర్బన్ ఏరియాలో ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారు. అందరూ కలిసి పనిచేస్తేనే నగర భవిష్యత్తు బాగుంటుంది.." అని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## వ్యక్తిపై దాడి చేసిన ఐదుగురు నిందితులు అరెస్ట్

**ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్**

హన్మకొండ మహా; హనుమకొండ నగరంలోని అశోక హోటల్ లో వ్యాలెట్ పార్కింగ్ లో పని చేస్తున్న శ్యామ్ అనే వ్యక్తి పై ఈనెల 23వ తేదీ రాత్రి 11 గంటలకు తన డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్తుండగా రాగన్న దర్వాజా దగ్గర అర్ధ రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు శ్యామ్ పై దాడి చేయగా అతనికి తీవ్ర గాయాలు కాగా అతనిని వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించగా అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలుపగా వెంటనే శ్యామ్ భార్య మీనా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ నేతృత్వంలో పోలీసులు దర్యాప్తు చేపట్టి 48 గంటల్లో నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. హత్య యత్నం కేసులోని అరెస్టయినా నిందితులను మంగళవారం రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ శివ కుమార్ తెలిపారు. అరెస్ట్ అయిన నిందితుల్లో సంపతీ రాహుల్, వర్షిత్, పున్నం చందు, అన్వేష్ రెడ్డి తో పాటు ప్రణయ్ ఉన్నారు. మరో నిందితుడు అరవింద్ పరారి లో ఉన్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ కేసులో నిందితులను గుర్తించి అరెస్టు చేసిన ఎస్ఐ కిషోర్, క్రైమ్ టీం రావుఫ్ తిరువర్ధన్ లను ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ అభినందించారు.

## సమిష్టి కృషితోనే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యం

**జిల్లాలో పారిశ్రామిక, పని ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్**
**సమావేశంలో వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్**




వరంగల్ హన్మకొండ మహా ; అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యపడుతుందని కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ఆపరేషన్ స్మైల్ 12 లో భాగంగా మంగళవారం అదనపు డీసీపీ ఎన్ రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ జనగాం జిల్లాల అధికారులు పోలీసులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు నిబంధనల ప్రకారం జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ తో పాటు చైల్డ్ హెల్ప్ లైన్, స్కోప్, షేర్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. గత ఆపరేషన్ స్మైల్ ముష్కాన్ కార్యక్రమం ద్వారా 339 బాలలను రెస్క్యూ చేసినామని, 26 ఎఫ్ఐఆర్ లు, 160 ఐఆర్ లు నమోదు చేశామని అన్నారు. పద్నాలుగు సంవత్సరాల లోపు బాల బాలికలు పని చేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానుల పై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని, పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. స్పెషల్ డ్రైవ్ విజయవంతం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే సాధ్యమవుతుందని, రోజు వారీ నివేదికలు కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో సేకరించి నివేదికలు అందజేయాలని అన్నారు, కార్యక్రమంలో యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వినోద, ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్ కుమార్, బాలల సంక్షేమ సమితి చైర్పన్ లు ఉప్పలయ్య, వసుధ, సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారులు ఎస్ ప్రవీణ్ కుమార్, ఎల్ రవికాంత్, ఉమా, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్స్ ఎస్ భాస్కర్, కల్పన, రవికుమార్ ఏహెచ్టీయూ ఎస్ఐ సుధాకర్, భాగ్యలక్ష్మి డబ్ల్యు ఏఎస్సై, సముద్దీన్ హెచ్ సి , పీసీ శ్రీనివాస్, రాములు, ఎఫ్ఎం ఎం ఎస్ ఎస్ ఎస్ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ, ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, మై ఛాయిస్ ఫౌండేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ జన్ను క్రాంతి, షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బి జమున, డివిజన్ ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది, కార్మిక శాఖ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.





## అందుబాటులో యూరియా నిల్వలు

**రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దు**
**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ మహా; వరంగల్ జిల్లాలో యాసంగి అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. యూరియా ఎరువుల పంపిణీపై నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ యాసంగి 2025 26 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా, అన్ని పంటలు కలిపి 1,12,345 ఎకరాలు నేటి వరకు సాగులో ఉన్నాయని. గత యాసంగి లో ఇప్పటికే 12,543 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందించడం జరిగిందని అన్నారు. ఈ యాసంగి లో ఇప్పటివరకు 14375 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందజేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో డీలర్ల షాపులలో 434 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, మార్క్ఫెడ్, వరంగల్ జిల్లాలో 5700 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం 1,65,000 మెట్రిక్ టన్నుల యూరియా నిలువలు ఉన్నాయని, రైతులకు అవసరమున్న మేరకు, పంట దశలకు అనుకూలంగా, పంటల విస్తీర్ణం వారిగా నిరంతరంగా ఎలాంటి కొరత లేకుండా యూరియా సరఫరా చేయబడు తుందని అన్నారు. రైతుల కొరకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి, అన్ని యూరియా విక్రయ కేంద్రాలు, షాపులు తెరిచి ఉంటాయని, అదనపు యూరియా కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.



## చిన్నజీయర్ స్వామిని కలుసుకున్న మేయర్ దంపతులు

వరంగల్ మహా; వైకుంఠ ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్ శంషాబాద్ ముచ్చింతల్ లోని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీ రామానుజ చిన్నజీయర్ స్వామి వారిచే స్థాపితమైన సమతా మూర్తి (స్టాచు ఆఫ్ ఈక్వాలిటీ) కేంద్రం లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్న జీయర్ స్వామి వారు మేయర్ దంపతులకు ఫల ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గుండు విజయ్ రాజ్, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ శోభ

**స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తజనులు**
**కిక్కిరిసిపోయిన వైష్ణవ ఆలయాలు**
**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ గందె కల్పన నవీన్**



వరంగల్ హన్మకొండ మహా; ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వైష్ణవ ఆలయాలు భక్త జనులతో కిక్కిరిసి పోయాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచే దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు కిలోమీటర్ల మేర క్యూ కట్టారు. సామాన్యుల నుంచి రాజకీయ నాయకులు, ప్రముఖుల వరకు స్వామి వారిని దర్శించుకొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. వరంగల్ హనుమకొండ జిల్లాల్లో ఎటు చూసినా ముక్కోటి ఏకాదశి పండుగ వాతావరణం కనిపించింది. ముఖ్యంగా వరంగల్ బట్టల బజార్ లోని బాల శ్రీ వేంకటేశ్వర ఆలయం, వరంగల్ జేపిఎన్ రోడ్డు లోని గీతా మందిర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, దేశాయ్ పేట, కాశీబుగ్గ లోని ప్రసిద్ధిగాంచిన రంగనాయక స్వామి దేవాలయాలు, గోవిందరాజుల గుట్టపై కొలువై ఉన్న గోవిందరాజుల స్వామి, భద్రకాళి రోడ్డులోని సింహాద్రి



కొండపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, హంటర్ రోడ్డు న్యూ శాయంపేటలోని శ్రీ సంతోష లక్ష్మీ నరసింహ స్వామి, వంద ఫీట్ల రోడ్డులోని వేంకటేశ్వర స్వామి ఆలయం, ఉర్సుగుట్ట పై ఉన్న శ్రీ రంగనాయక గోదాదేవి దేవాలయాలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ధర్మసాగర్ మండలం చిల్పూర్ బుగులు వేంకటేశ్వరస్వామి, నర్సింహులపేట వేంకటేశ్వరస్వామి ఆలయం, గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయం, శాయంపేట మండల కేంద్రంలోని శ్రీ మచ్చ గిరి స్వామి సహా పలు ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసి తరించారు. వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా వరంగల్ బట్టల బజార్ లోని శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 28 వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఉత్తర ద్వార దర్శనం చేసుకొని మూల విరాట్ ను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు దంపతులను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వైష్ణవ ఆలయాలు స్వామి వారి నామ స్మరణతో మారు మోగాయి. స్వామి వారిని తనివితీరా దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలి రావడంతో పలు ఆలయాల వద్ద కిలోమీటర్ల మేర భారీ క్యూలైన్లు కనిపించాయి. ఉత్తర ద్వార దర్శనం చేసుకుని పునీతులయ్యేందుకు భక్త జనులు పోటీ పడ్డారు.



**వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం**

ఆషాఢ శుద్ధ ఏకాదశి రోజున యోగ నిద్రలోకి వెళ్లిన శ్రీమహా విష్ణువు కార్తీక శుద్ధ ఏకాదశి రోజున యోగ నిద్ర వీడి శ్రీదేవి, భూదేవీ సమేతంగా వైకుంఠానికి తిరిగి వచ్చాడని, అప్పుడు ముక్కోటి దేవతలు ఉత్తర ద్వారం చెంత నిలిచి స్వామి దర్శనం చేసుకున్నారని పురాణాలు చెబుతున్నాయి. ఈ కారణంగానే దీనిని ముక్కోటి ఏకాదశిగా పిలుస్తుంటారని పెద్దలు చెబుతున్నారు. ఈ రోజున స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా దర్శించు కోవడంతో మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. అందుకే ముక్కోటి ఏకాదశి సందర్భంగా అన్ని వైష్ణవ క్షేత్రాలలో భక్తుల సందర్శనకు వీలుగా తెల్లవారు జాము నుంచే ఉత్తర ద్వారాలు తెరచి ఉంచుతారు. ఉత్తర ద్వారమే వైకుంఠ ద్వారం. ఈ వైకుంఠ ద్వారమే సూర్యుని ఉత్తరాయణ ప్రవేశానికి సూచన. అందుకే ఉత్తర ద్వారం నుంచి ఆ శ్రీ మహా విష్ణువును దర్శించుకున్న వారికి మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మిక.

## శ్రీవారి సన్నిధిలో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



వరంగల్ మహా;
వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ బిజెపి సీనియర్ నాయకులతో కలిసి మంగళవారం కలియుగ వైకుంఠ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంతో ఉండాలని కోరుకున్నట్టు రవికుమార్ తెలిపారు.

## పెట్ పార్క్ లో ఉన్న వ్యర్థాలను తొలగించండి



**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

హన్మకొండ మహా; హన్మకొండ పరిధిలోని బాల సముద్రంలో గల పెట్ పార్క్ ను కమిషనర్ సందర్శించి ప్రత్యక్షంగా పరిశీలించి సమర్ధవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. మంగళవారం పెట్ పార్క్ లో ప్రోగైన వ్యర్థాలను తొలగించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ ఆర్ ఐ కృష్ణారావు వార్డు ఆఫీసర్ నవ్య తదితరులు పాల్గొన్నారు.

## జి.ఎచ్.ఎం.సి నార్సింగి సర్కిల్ (45) డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కృష్ణ మోహన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన భాజపా నాయకులు




గండిపేట,మహా: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జి.ఎచ్.ఎం.సి నార్సింగి సర్కిల్ 45 డిప్యూటీ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన కృష్ణమోహన్ రెడ్డి ని సోమవారం మణికొండ సర్కిల్ ఆఫీస్లో భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పువ్వుల మొక్కను అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.నార్సింగి సర్కిల్ ను అన్ని రంగాలలో అభివృద్ధి జరిగేలా కృషి చెయ్యాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నార్సింగి సర్కిల్ భారతీయ జనతా పార్టీ నాయకులు టి అంజన్ కుమార్ గౌడ్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకర్ల నరేందర్ రెడ్డి, కోకాపేట అధ్యక్షులు నాగేష్, బిక్షపతి యాదవ్, బి రవి కాంత్ రెడ్డి, వినోద్, శ్రీకాంత్ స్వామి, సి బీరప్ప, జై సిద్ధప్ప, హంసరాజ్, మధువోర్స్ ఆనందరావు, రంగబాబు, కృష్ణస్వామి, వేణు, వందనా నాగేష్, సిహెచ్ ఇందిరా, అప్పల అనిత, జై లక్ష్మి, శివపురి కాలనీ అధ్యక్షులు దేవేందర్, రవి సాగర్, సతీష్, బాలరాజు, బాలకృష్ణ మరియు ఇతర బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సర్వసభ్య సమావేశం

**2025–26 వార్షిక బడ్జెట్ కు ఆమోదం తెలిపిన సభ్యులు**
**హన్మకొండ జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్**




హన్మకొండ మహా; ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా సర్వసభ్య సమావేశం మంగళవారం హనుమకొండ సమీకృత జిల్లా కార్యాలయ భవనం లోని (కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్), సుబేదారిలో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్ , రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులతో కలిసి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనాంట్, రక్తదాన ఉద్యమ పితామహులు (ఫాదర్ అఫ్ బ్లెడ్ దొనొర్స్) కార్ల్ ల్యాండ్ స్టైనర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా 2022-23, 2023-24, 2024-25 సంవత్సరాలకు సంబంధించిన వార్షిక నివేదికలు, ఆడిటెడ్ అకౌంట్లు, అలాగే రాబోయే సంవత్సరానికి ఆదాయ-వ్యయ అంచనాలను సర్వసభ్యులకు వివరించారు.

ఈ వార్షిక నివేదికను సోదా రామకృష్ణ ప్రతిపాదించగా, మండల పరశురాములు బలపరిచారు. అలాగే 2025-26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ను బండి సారంగపాణి ప్రతిపాదించగా, ఓరుగంటి లైలా బలపరిచారు. ఇందుకు సమావేశానికి హాజరైన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీకి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ గారికి పాలకవర్గ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ గారు మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సొసైటీ సేవాతత్పరతతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్థ అని, ప్రస్తుత పాలకవర్గం అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిందని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా తన వంతు సహాయ సహకారాలు రెడ్ క్రాస్ సొసైటీకి అందిస్తానని హామీ ఇచ్చారు. శాశ్వత సభ్యులు మరింత ఉత్సాహంగా రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సేవలందించాలని పిలుపునిచ్చారు. అనంతరం రెడ్ క్రాస్ ప్యాట్రన్లను జిల్లా కలెక్టర్ పాలకవర్గ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ రోజు సర్వ సభ్య సమావేశానికి వచ్చిన పాటర్న్ను, జీవితకాలసభ్యులకు పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు.




ఈ సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు, అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, డీటీఓ ఎ. శ్రీనివాస్ కుమార్, టీజీవో ఏ. జగన్మోహన్ రావు, డాక్టర్ ప్రవీణ్ కుమార్, టీఎన్జీవో రాజేందర్, సోమన్న, రెడ్ క్రాస్ ప్యాట్రన్లు పొన్నాల రామ్ మోహన్, రావుల అనిల్ కుమార్, గండ్ర నరోత్తమ్ రెడ్డి, జి. వెంకట్ నారాయణ, శాశ్వత సభ్యులు నడెం శాంతి కుమార్, బోడ డిన్న, కుసుమ శ్యామ్ సుందర్, నేహాల్, యాకుబ్ రెడ్డి,మండల పరుశరాములు, కార్పొరేటర్ : మానస రాంప్రసాద్, తాడిశెట్టి విద్యాసాగర్, జి. రవీందర్, గోపాల్, పి. శ్రీనివాస్, ట్రాన్సజెండర్ స్టేట్ ప్రెసిడెంట్ : లైలా, గుంటి స్వప్న, పూర్ణిమ రెడ్డి, రేష్మ, మరియు రెడ్ క్రాస్ సిబ్బంది, జీవితకాల సభ్యులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు
బుధవారం, హైదరాబాద్ | 31.12.2025










# రివైండ్ -2025

## ఎన్నో సంచలనాలు.. మరెన్నో విషాదాలు

**పోయిరా..పోయిరా.. పోయిరా.. నువ్వు పోరా మావా అంటూ విషాదాల్ని కష్టాల్ని మోసుకొచ్చిన సంవత్సరాన్ని భారంగా ప్రజలు పొమ్మంటున్నారు. 2025 వ సంవత్సరం ఒక్క తెలంగాణకే కాదు.. ప్రపంచానికే ఏమంత బాగాలేదు. 2025 తెలంగాణలో ఎన్నో భారీ ప్రమాదాలు.. ఒళ్ళు గగుర్పొడిచే ఘటనలు. మరోవైపు తెలంగాణ బ్రాండ్ ను తెలంగాణ ఖ్యాతిని ఇనుమడింపజేసే ఘటనలు. సంతోషమైనా.. బాధైనా రెండు చాలా తీవ్రంగా మీదపడ్డాయి. మొత్తంగా చూస్తే 2025 ఏమంత బాగాలేదన్నది ఎక్కువమంది అభిప్రాయం. ఆర్థిక మందగమనం.. రూపాయికి ఊపిరాడకపోవడం.. వీటికితోడు పులిమీద పుట్రలా ప్రమాదాలు. అయినా.. ఈ ఏడాది కొన్ని అంశాల్లో మన తెలంగాణ మెరిసింది.**

## ఇవీ మెరుపులు

### 1. మిస్ వరల్డ్ తో సంచలనం

ఈ ఏడాది మే నెలలో హైటెక్స్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించడంతో హైదరాబాద్ అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. 100కిపైగా దేశాల అందగత్తెలు చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ ,రామప్ప టెంపులతో పాటు తెలంగాణ అందాలను తిలకించి నిర్వహణకు అబ్బురపడ్డారు. మిస్ వరల్డ్ పోటీలు అద్భుతంగా నిర్వహించడంలో తెలంగాణ సక్సెస్ అయింది.

### 2. ఫుట్ బాల్ కిక్ .. మెస్సీతో హైప్

ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సీ హైదరాబాద్ రావడం దేశంలో చర్చనీయాంశంగా మారింది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఈ ఈవెంట్ అద్భుతంగా నిర్వహించబడింది. అంతర్జాతీయ మీడియా సైతం హైదరాబాద్ ఈవెంట్ మేనేజ్‌మెంట్‌ను ప్రశంసించింది. అభిమానులతో మెస్సీ కలిసిమెలిసి గడిపిన క్షణాలు మరపురానివి. మెస్సీతో మ్యాచ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడంతో దీనికి హైప్ వచ్చింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా మ్యాచ్ వీక్షించేందుకు రావడంతో ఆకట్టుకుంది.

### 3. తెలంగాణ రైజింగ్..

భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 సూపర్ హిట్ అయింది. ప్రపంచ నేతలు, భారీ పెట్టుబడులు హైదరాబాద్‌ను టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా మరింత బలపరిచాయి. 2025కి వీడ్కోలు పలుకుతున్న వేళ హైదరాబాద్ మరింత ఉత్సాహంగా కనిపిస్తోంది. పెద్ద ఈవెంట్లను సులువుగా నిర్వహించగల నగరమని ప్రపంచానికి నిరూపించాం. 5లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించి తెలంగాణ సక్సెస్ అయింది.

### 4. 12 ఏళ్ళ తర్వాత గద్దర్ అవార్డులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12 ఏళ్ళ తర్వాత సినిమా అవార్డులను పునరుద్ధరించి విజయవంతమైంది. రాష్ట్ర విభజన తర్వాత వేడుక ఎలా చేయాలని తటపటాయించిన వారి కళ్ళు తెరిపించి.. ముఖ్యమంత్రి రేవంత్ శబాష్ అనిపించుకున్నారు. ఈవెంట్ సూపర్ హిట్ అయింది. చిత్రపరిశ్రమ మనసును రేవంత్ గెలిచారు.

## విషాదాలు.. ఘోరాలు..

### 1. సంగారెడ్డి పేలుడు లో 54మంది మృతి

2025 ఏడాదిలో తెలంగాణనే కాదు యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన సంఘటన సంగారెడ్డి జిల్లాలోని సిగాచి ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు. పాశమైలారంలోని సిగాచి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా యూనిట్‌లో రియాక్టర్ పేలడం కారణంగా 54మంది కార్మికులు మృతి చెందారు. ఇందులో కొందరు కార్మికలు అక్కడికక్కడే మంటల్లో సజీవదహనం అయ్యారు. కొంతమంది మృతదేహాలు కూడా లభించలేదు. వీరిలో చాలా వరకు వలస కూలీలే ఉన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారికి ప్రభుత్వ పరిహారం కూడా ప్రకటించింది. ఇది 2025లో తెలంగాణలో జరిగిన అత్యంత ఘోరమైన ప్రమాదాల్లో ఒకటిగా నిలిచిపోయింది.

### 2. ఎస్ ఎల్ బిసి టన్నెల్‌లో ప్రమాదం.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ ఎల్ బిసి ప్రాజెక్టులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట వద్ద ఎస్సెల్బీసీ టన్నెల్ పనుల్లో 14 కిలోమీటర్ వద్ద ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఫిబ్రవరి 22న రాత్రి 8:30 గంటల సమయంలో కార్మికులు పనులు చేస్తుండగా, అకస్మాత్తుగా పైకప్పు కూలిపడటంతో కాంక్రీట్ పెచ్చులు ఊడిపడి 8 మంది ఉద్యోగులు, సిబ్బంది చనిపోయారు. వీరి మృత దేహాలు కూడా బయటకు తీయలేకపోయారు. నెలల తరబడి శ్రమించినా ఫలితం లేకపోయింది. టన్నెల్ లోనే అంతా సమాప్తమైపోయింది.

### 3. గుల్జార్ హౌజ్ లో మరో దారుణం.. నిద్రలోనే..

హైదరాబాద్‌లోని పాతబస్తీలో ఉన్న గుల్జార్ హౌజ్ అగ్నిప్రమాదం ఈ ఏడాదిలో జరిగిన మరో ఘోర ప్రమాదాల్లో ఒకటి. తెలంగాణను దిగ్భ్రాంతి గురిచేసిన దుర్ఘటన ఇది. ఈ ప్రమాదం మే 18వ తేదీన తెల్లవారు జామున చోటు చేసుకుంది. హైదరాబాద్ ఓల్డ్ సిటీలోని చార్మినార్ సమీపంలో గుల్జార్ హౌజ్‌లో తెల్లవారు జామున మంటలు చెలరేగి 17 మంది సజీవ దహనమయ్యారు. ఈ ప్రమాదంలో మరణించిన వారికిలో చిన్నారు, మహిళలే ఎక్కువగా ఉన్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. నిద్రిస్తున్న వారు నిద్రలోనే కన్నుమూశారు

### 4. చేవెళ్ల వద్ద తాండూరు బస్సు దారుణం

తెలంగాణను ఉలిక్కిపడేలా చేసిన మరో దారుణ ఘటన.. తీవ్ర విషాదంలోకి నెట్టిన మరో ఘోర ప్రమాదం. నవంబర్ 3వ తేదీన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర జరిగింది. . తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తున్న ఒక ఆర్టీసీ బస్సును హైదరాబాద్‌బీజాపూర్ హైవేపై గ్రావెల్ లోడెడ్ టిప్పర్ లారీ ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో 20 మంది అక్కడికక్కడే మరణించారు. మరెందరో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువతులు చనిపోవడం, ఎంతో మంది కుటుంబాలకు కుటుంబాలు కోల్పోవడం పెనువిషాదం నింపింది. ఈ ప్రమాదంలో మరణించిన వారిలో చిన్న పిల్లలు, మహిళలు కూడా ఉన్నారు.

## తెలంగాణ పాలిటిక్స్

### 1. జూబ్లీహిల్స్ బైపోల్ .. టర్నింగ్ పాయింట్

మాగంటి గోపినాథ్ మృతితో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఈ ఎన్నికల్లో మాగంటి సతీమణి సునీతకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వగా, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్‌కు టికెట్ కేటాయించింది. కాగా ఈ ఎన్నికలు అత్యంత ఉత్కంఠ భరితంగా సాగాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సంచలనం సృష్టించిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. త్రిముఖ పోరులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సమీప ప్రత్యర్థి, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,658 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఉప ఎన్నిక విజయం ప్రధానంగా సీఎంకు కలిసొచ్చింది.

### 2. మంత్రివర్గ విస్తరణ

ఈ ఏడాది వివేక్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, మహమ్మద్ అజారుద్దీన్ లకు తొలిసారి మంత్రి యోగం దక్కింది. పొలిటికల్ కెరీర్ లో ఎన్నో ఏళ్ళుగా ఉన్న వీరు మంత్రి కావాలన్న కలను ఎట్టకేలకు నెరవేర్చుకున్నారు. ఈ నలుగురు రేవంత్ రెడ్డి కేబినెట్ లో తొలిసారి మంత్రి పదవిని చేపట్టారు. వీరికి కీలక శాఖలు దక్కాయి.




### 3. కవిత సంచలనం.. బిఆర్ఎస్ కు షాకుల పర్వం

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం సంచలనంగా మారింది. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు మాజీ ఎంపీ సంతోష్ కుమార్ తదితరులను లక్ష్యంగా చేసుకుని ఆమె చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించగా ఆమెను పార్టీ నాయకత్వం సస్పెండ్ చేసింది. దీనికి ప్రతిగా ఆమె ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా చేయడంతో పాటు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసింది. అయితే అవి పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం ఆమె బీఆర్ఎస్‌ను విమర్శిస్తూ రాష్ట్ర వ్యాప్తగా జనంబాట పేరుతో యాత్ర నిర్వహిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో సొంతపార్టీ పెట్టి పోటీచేస్తానని చెబుతున్నారు.

### 4, బిజెపికి కొత్త చీఫ్

ఈ ఏడాది బిజెపి స్టేట్ చీఫ్ గా ఎన్. రామచందర్ రావు నియమితులయ్యారు. ఈటల రాజేందర్ తో పాటు అనేకమంది హేమాహేమీల్లాంటి నేతల పేర్లు వినిపించినా బిజెపి హైకమాండ్ వ్యూహాత్మకంగా రామచందర్ రావును ఫైనల్ చేసింది. ఇద్దరు ఎంపీల మధ్య విభేదాలు రోడ్డున పడ్డాయి. రాజాసింగ్ రాజీనామాను ఆమోదించి సీనియర్లు చెక్ పెట్టారు. తెలంగాణ బిజెపి ఎంపీల పనితీరుపై ప్రదాని మోదీ ఆగ్రహంగా ఉన్నట్లు కథనాలు ప్రచారంలో ఉన్నవి.

## జాతీయ విషాదాలు..

తెలంగాణతో పాటు జాతీయ స్థాయిలోనూ ఈ ఏడాది పలు తొక్కిసలాటలు జరిగి పలువురు మృత్యవాత పడ్డారు. ఈ ఘటనలు దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపాయి.

### ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో అపశ్రుతి..

ఈ ఏడాది ప్రారంభంలోనే పెను విషాదం చోటు చేసుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభమేళాలో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 30 మంది చనిపోయారు. 60 మంది గాయపడ్డారు. 'మౌని అమావాస్య' కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేయడానికి పోటెత్తారు. ఈ సందర్భంగా అపశ్రుతి జరిగింది. అఖాడాలకు కేటాయించిన సెక్టర్2 ప్రాంతంలో తొక్కిసలాట చోటు చేసుకుని ఈ ప్రమాదం సంభవించింది.





### ఢిల్లీ రైల్వే స్టేషన్ లో తొక్కిసలాట..

ఫిబ్రవరి 15న ఢిల్లీ రైల్వే స్టేషన్ లో తొక్కిసలాట(delhi train station stampede) జరిగింది. ఈ దుర్ఘటనలో 18 మంది చనిపోయారు. 12మంది గాయపడ్డారు (delhi stampede victims). మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారు. ఢిల్లీ రైల్వే స్టేషన్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లేందుకు భారీగా భక్తులు పోటెత్తడంతో ఈ తొక్కిసలాట జరిగినట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు.

### ప్రాణం తీసిన క్రికెట్ అభిమానం..

క్రికెట్ మీద ఉన్న అభిమానం ప్రాణాలు తీసింది. అమాయకులను బలి తీసుకుంది. అనేక కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట(Bengaluru Stampede News) జరిగింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (RCB) జట్టు ఐపీఎల్ ట్రోఫీ గెలిచిన తర్వాత విజయోత్సవ వేడుకల కోసం చిన్నస్వామి స్టేడియంకు వచ్చిన సందర్భంలో ఈ దుర్ఘటన జరిగింది. ఈ తొక్కిసలాటలో 11 మంది మరణించారు. 47మంది గాయపడ్డారు. తమ అభిమాన క్రికెటర్లను చూసేందుకు జనం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉచిత పాసులు, అధిక జన సమూహం, సరైన నిర్వహణ లేకపోవడం తొక్కిసలాటకు దారితీశాయి.

2-12

### కరూర్ తొక్కిసలాట ఘటన..

అభిమానం పెను విషాదమే నింపింది. తమ అభిమాన నటుడిని చూసేందుకు తరలి రావడం వారి పాలిట మృత్యువైంది. సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్‌లో తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత, సినీ నటుడు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 41 మంది మరణించారు. 50 మంది గాయపడ్డారు. మృతుల్లో 11 మంది చిన్నారులు ఉన్నారు. విజయ్ సభకు జనం భారీగా తరలివచ్చారు. ఊహించిన దానికంటే ఎక్కువ మంది వచ్చారు. అదే సమయంలో ఈ సభకు విజయ్ చాలా ఆలస్యంగా రావడం కూడా ప్రమాదానికి కారణమైంది.

### భారీ పేలుడు.. ఉలిక్కిపడ్డ దేశ రాజధాని..

నవంబర్ 10న.. దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు జరిగింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన ఈ పేలుడులో 9 మంది మరణించారు. 20 మంది గాయపడ్డారు. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలోని ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నెమ్మదిగా కదులుతున్న ఐ20 కారులో శక్తివంతమైన పేలుడు చోటు చేసుకోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది.

### దేశం లో దారుణాలు

టెక్నాలజీ ఎంతో పెరుగుతున్నా.. తొక్కిసలాట ఘటనల్లో ప్రాణాలు పోవడం బాధాకరం. ఈ ఏడాది దేశంలో పలు తొక్కిసలాటలు జరిగి పెద్దసంఖ్యలో మృత్యవాత పడ్డారు. ఉలిక్కిపడేలా ఈ ఘటనలు చేశాయి. వీటికి తోడు ఉగ్రదాడులు కలకలం రేపాయి.

### కుంభమేళాలో అపశ్రుతి.. 30మంది

ఈ ఏడాది ప్రారంభంలోనే పెను విషాదం చోటు చేసుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభమేళాలో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 30 మంది చనిపోయారు. 60 మంది గాయపడ్డారు. 'మౌని అమావాస్య' కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేయడానికి పోటెత్తారు. ఈ సందర్భంగా అపశ్రుతి జరిగింది.



### ఢిల్లీ రైల్వే స్టేషన్ లో తొక్కిసలాట..

ఫిబ్రవరి 15న ఢిల్లీ రైల్వే స్టేషన్ లో తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో 18 మంది చనిపోయారు. 12మంది గాయపడ్డారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారు. ఢిల్లీ రైల్వే స్టేషన్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లేందుకు భారీగా భక్తులు పోటెత్తడంతో ఈ తొక్కిసలాట జరిగినట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు.

### బెంగుళూరులో క్రికెట్ అభిమానం... ప్రాణాలతో..

క్రికెట్ మీద ఉన్న అభిమానం ప్రాణాలు తీసింది. అమాయకులను బలి తీసుకుంది. అనేక కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు ఐపీఎల్ ట్రోఫీ గెలిచిన తర్వాత విజయోత్సవ వేడుకల కోసం చిన్నస్వామి స్టేడియంకు వచ్చిన సందర్భంలో ఈ దుర్ఘటన జరిగింది. ఈ తొక్కిసలాటలో 11 మంది మరణించారు. 47మంది గాయపడ్డారు. తమ అభిమాన క్రికెటర్లను చూసేందుకు జనం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

### తమిళనాడు విజయ్ సభలో తొక్కిసలాట..

తమ అభిమాన నటుడు విజయ్ ను చూసేందుకు తరలి రావడం వారి పాలిట మృత్యువైంది. సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్‌లో తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత, సినీ నటుడు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 41 మంది మరణించారు. 50 మంది గాయపడ్డారు. మృతుల్లో 11 మంది చిన్నారులు ఉన్నారు. విజయ్ సభకు జనం భారీగా తరలివచ్చారు. ఊహించిన దానికంటే ఎక్కువ మంది వచ్చారు. అదే సమయంలో ఈ సభకు విజయ్ చాలా ఆలస్యంగా రావడం కూడా ప్రమాదానికి కారణమైంది. దేశంలో ఓ రాజకీయ పార్టీ సభలో ఇలాంటి పెద్ద సంఘటన జరగడం ఇదే ప్రథమం.

### ఉలిక్కిపడ్డ దేశ రాజధాని..

నవంబర్ 10న.. దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు జరిగింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన ఈ పేలుడులో 9 మంది మరణించారు. 20 మంది గాయపడ్డారు. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలోని ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నెమ్మదిగా కదులుతున్న ఐ20 కారులో శక్తివంతమైన పేలుడు చోటు చేసుకోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది.

### పహల్గాం దాడి.. ఆపరేషన్ సింధూర్

: ఏప్రిల్ 22, 2025న, బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరపడంతో 28 మందికి పైగా మరణించారు మరియు 20 మందికి పైగా గాయపడ్డారు.ఈ ఉగ్రదాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా ఆపరేషన్ సిందూర్ లో భారత్ ప్రారంభించింది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ సైన్యం 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్ తుక్కు రేగొట్టింది. భారత ధాటికి మూడు రోజుల్లోనే పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదన చేసింది. ఈ ఆపరేషన్‌తో పాక్ అధ్యక్షుడు జర్దారీ బంకర్‌లో దాక్కోమని సలహా ఇచ్చారని తాజాగా బయటపెట్టారు. భారత్ 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది.



## పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడి వస్తుంది

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల, మహా : వ్యవసాయ సాగులో పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడి వస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి ఈ.శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన అధికారి అనిత లతో కలిసి డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానం అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించి ఆర్థిక అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. వరి, పత్తి, మొక్కజొన్న పంటలు మాత్రమే కాకుండా వాణిజ్య పంటలు, కూరగాయల సాగు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా వరి పంట సాగు విస్తీర్ణం అధిక మొత్తంలో ఉన్నందున రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు అనుకూల ప్రాంతాలను గుర్తించాలని, పంట సాగుతో కలిగే లాభాలపై రైతులకు వివరించి సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. తద్వారా జిల్లాకు నిర్దేశించిన ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపొందుతుందని, రైతులకు ఆర్థికంగా లాభం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నమోదు అయిన సాగు విస్తీర్ణానికి అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, జిల్లాలో యూరియా పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసి కార్యచరణ ప్రకారం అవసరమైన ప్రతి రైతుకు నిబంధనల ప్రకారం యూరియా అందించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, పశు వైద్య పశుసంవర్ధక శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హత గల రైతులకు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వేములకొండలో చీరల పంపిణీ కార్యక్రమం

**సర్పంచ్ ఏర్పుల వెంకటేశం**

వలిగొండ డిసెంబర్ 30 మహా న్యూస్ : వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఏర్పుల వెంకటేశం ప్రభుత్వం ఇటీవలన మహిళా సంఘాలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది అందులో కొంతమంది మహిళలకు రాకపోవడంతో నేడు మంగళవారం సర్పంచ్ వెంకటేశం చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో మెరిసిన ఎంపల్లి సహస్ర

మందమర్రి, మహా : మందమర్రి పట్టణ నివాసి, మంచిర్యాల కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ (సీబీఎస్సీ) 6వ తరగతి విద్యార్థిని ఎంపల్లి సహస్ర కూచిపూడి భరతనాట్యం లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు ఎంపికైంది.డిసెంబర్ 27న భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియం హైదరాబాద్ లో కూచిపూడి నృత్య కళాకారులు మూడు రాష్ట్రాల నుండి దాదాపు 4608 మంది నాట్య కళాకారులు పోటీకి హాజరయ్యారు. అనంతరం వీరందరూ ఒకే వేదికపై నృత్యం చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కించుకున్నారు. ఈ విద్యార్థిని వరల్డ్ రికార్డ్ కు ఎంపిక కావడం పట్ల తల్లి ఎంపల్లి స్వర్ణ లత, తండ్రి రంజిత్, తాతలు సురేందర్, భీమయ్యలు తెగ మురిసిపోతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహస్రకు చిన్నతనం నుండే కూచిపూడి, జానపద నృత్యం, భరతనాట్యాలపై మక్కువ కనబరచడంతో తాము శ్రీ సాయి నాట్య కళానిలయం శిక్షకురాలు అశ్విని దగ్గర శాస్త్రీయ సాంప్రదాయ నృత్యా శిక్షణకు పంపించినట్లు వెల్లడించారు.

## ముక్కోటి ఏకాదశికి పోటెత్తిన భక్తజనం



**- హాజరైన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మందమర్రి జిఎం, డిసిపి భాస్కర్ లు**

మందమర్రి, మహా : ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని మందమర్రి శ్రీ వెంకటేశ్వర దేవాలయానికి భక్తజనం పోటెత్తారు. సంవత్సరానికి ఒకసారి వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశి రోజు శ్రీహరి దేవాలయాలన్నీ భక్తుల సందడితో కిక్కిరిసిపోవడం ఆనవాయితీగా వస్తుంది. మందమర్రి చుట్టుపక్కల భక్తజనం ఉదయం తెల్లవారు జాము నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భార్యా, పిల్లలు, కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వహకులు, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, తన సర్కిల్ పరిధి ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తజనం శ్రీమన్నారాయణ నామస్మరణలతో మార్మోగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిఎం రాధాకృష్ణ, డీసీపీ భాస్కర్, ఎమ్మార్వో సతీష్ కుమార్, ఏసీపీ రవి కుమార్, స్థానిక మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు కుటుంబ సభ్యులతో వచ్చారు. మీరందరూ పూజలో పాల్గొని శ్రీవారి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని పునీతులయ్యారు. ఏకాదశి నాడు స్వామివారిని దర్శించుకొనికి ఒక కిలోమీటర్ మేరకు భక్తులు క్యూలో కనబడ్డారు. అలాగే పాలచెట్టు పంచముఖి ఆలయం, హరి హర అయ్యప్ప ఆలయాలలో ఉత్తర ద్వారా దర్శనం ఏర్పాట్లు చేశారు.

## జిల్లాలో పోలీసు విస్తృత తనిఖీలు

**డిశంబర్ 31, నూతన సంవత్సరం ఏకాదశి పండుగ సందర్భంగా రక్షణ తనిఖీలు**

**శాంతిభద్రత పరిరక్షణలో ప్రజలు సహకరించాలి**

**తనిఖీల్లో పాల్గొన్న డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసు**





సూర్యాపేట జిల్లా మహా : ప్రజలకు రక్షణ కల్పించడం, పండుగలా సమయంలో నిఘా ఉంచడం, అక్రమ రవాణా నిరోధించడం లో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మంగళవారం సూర్యాపేట పట్టణంలో కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాలలో, రద్దీ ప్రాంతాలు, ఫ్లై ఓవర్స్, దేవాలయాలు, కూరగాయల మార్కెట్, ముఖ్యమైన



వాణిజ్య సముదాయాలలో పోలీసులు విసృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు, బస్సులు, ప్రయాణికుల లగేజీ అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ శివతేజ, జిల్లా పోలీస్ హై సెక్యూరిటీ విభాగం తనిఖీల్లో పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలని కలుపుతూ ప్రధాన జాతీయ రహదారిపై రవాణా పరంగా ముఖ్య కేంద్రంగా ఉన్న సూర్యాపేట పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు గుర్తించడం లో భాగంగా జిల్లా కేంద్రంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దు, శాంతిభద్రతల రక్షణలో ప్రజలు పోలీసులతో సహకరించాలి. గంజాయి డ్రగ్స్ లాంటి పదార్థాలు అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేశారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్, పేలుడు పరదర్థాలు గుర్తించే డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొని బస్సులు, అనుమానిత వస్తువులు, ప్రయాణికుల బ్యాగులు తనిఖీలు చేయడం జరిగినది. తనిఖీల్లో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ శివతేజ, ఆర్ ఎస్ ఐ అశోక్, ఆర్ ఎస్ ఐ అన్వర్ రెహమాన్,పోలీసు సిబ్బందిపాల్గొన్నారు.



## గురువారం గ్రీవెన్స్ రద్దు

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి డిసెంబర్ 30 మహా పత్రిక : నూతన సంవత్సరం సందర్భంగా గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాణి రద్దు చేశామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. తేది ::01.01.2026న నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ఇతర ప్రజలు కలెక్టర్ కార్యాలయానికి రావడం జరుగుతుందని కావున గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ , ఉద్యోగవాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడొక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి గురువారం ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రావద్దని తెలిపారు.

## ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరుగా సుధీర్ బాబు

**తమకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

**శాంతి భద్రతలకు విగాదం కలగకుండా విధులు నిర్వహిస్తా**

**టీం వర్క్ తో సమర్ధవంతంగా ముందుకు వెళ్తాం**

**కమిషనర్ కు పలువురి శుభాకాంక్షలు**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా: నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్ గా మంగళవారం సాయంత్రం సుధీర్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, రాష్ట్ర అభివృద్ధిని ప్రపంచ దేశాలకు తెలిసేలా ఇటీవల గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహించుకోవడం జరిగినదని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కొత్తగా నాలుగు పోలీసు కమిషనరేట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా మంగళవారం ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తామని అన్నారు. అన్నీ శాఖల సమన్వయంతో పని చేస్తామని, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో 22 పోలీసు స్టేషన్లు పని చేస్తాయని, ఈ పోలీసు స్టేషన్ల అధికారులతో కలిసి టీమ్ వర్క్ తో సమర్ధవంతంగా, శాంతిభద్రతలకు ఉగాది కలగకుండా పని చేస్తామని అన్నారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఫ్యూచర్ సిటీ బాధ్యతలు చేపట్టిన శుభ తరుణంలో పలువురు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాట ఇచ్చి.. నిధులు మంజూరు చేయించి..

**పవన్ కళ్యాణ్ పట్టుదల.. కృషి ఫలితం..**

**కొండగట్టు ఆంజనేయస్వామిపై ఎనలేని భక్తి భావం..**

**జనవరి మూడో తేదీన కొండగట్టుకు పవన్ కళ్యాణ్..**

**టీటీడీ నిధులు రూ.35.19 కోట్లతోఅభివృద్ధి పనులకు శ్రీకారం**

**దీక్షా విరమణ మండపం, 100 గదుల సత్రం నిర్మాణం పనులకు భూమి పూజ**

**ఆంజనేయ స్వామి అంటే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక అభిమానం..**



IMMEDIATE

GOVERNMENT OF ANDHRA PRADESH
GENERAL ADMINISTRATION (POLL.A) DEPARTMENT
GOVERNMENT MAIL

From The Chief Secretary to Government, Government of Andhra Pradesh, Velagapudi, Guntur
To 1. The Chief Secretary to Government, Government of Telangana, Hyderabad
2. The Joint Secretary to Government (Protocol), Government of Telangana, Hyderabad
3. The Director General of Police, Government of Telangana, Hyderabad
4. The Inspector General of Police (Intelligence), Government of Telangana, Hyderabad
5. The Director, Directorate of Protocol, A.P. State Guest house, Vijayawada.
nf: 6. The Additional Director General of Police (Intelligence), Government of Andhra Pradesh, Vijayawada.

OVERNMENT MAIL MESSAGE NO. 247/Poll.A/A1/2025. Dated:29.12.2025.

OUR PROGRAMME: SRI KONIDALA PAWAN KALYAN, HON'BLE DEPUTY CHIEF MINISTER, OVERNMENT OF ANDHRA PRADESH WILL BE LEAVING HYDERABAD, TELANGANA STATE AS PER THE OLLOWING PROGRAMME:

| DATE | TIME | DEP/ ARR | PROGRAMME | MODE OF JOURNEY |
|---|---|---|---|---|
| | 09:00 HOURS | DEP | MADHAPUR RESIDENCE TO BEGUMPET AIRPORT | BY ROAD |
| | 09:25 HOURS | ARR | BEGUMPET AIRPORT | |
| | 09:30 HOURS | DEP | BEGUMPET AIRPORT TO HELIPAD, JNTU, KONDAGATTU OF JAGTIAL DISTRICT | BY CHOPPER |
| | 10:20 HOURS | ARR | HELIPAD, JNTU, KONDAGATTU | |
| | 10:25 HOURS | DEP | HELIPAD, JNTU, KONDAGATTU TO SRI ANJANEYA SWAMY TEMPLE, KONDAGATTU | BY ROAD |
| | 10:30 HOURS | ARR | SRI ANJANEYA SWAMY TEMPLE, KONDAGATTU | |
| | 10:30 HOURS TO 10:50 HOURS | -- | DARSHANAM OF THE LORD SRI ANJANEYA SWAMY | |
| | 10:50 HOURS | DEP | SRI ANJANEYA SWAMY TEMPLE, KONDAGATTU TO VENUE FOR LAYING OF FOUNDATION STONE | BY ROAD |
| 03.01.2026 | 10:55 HOURS TO 11:30 HOURS | ARR | LAYING OF FOUNDATION STONE FOR DEVELOPMENTAL WORKS SANCTIONED BY TIRUMAL TIRUPATI DEVASTHANAMS, TIRUMALA | |
| | 11:30 HOURS | DEP | SRI ANJANEYA SWAMY TEMPLE, KONDAGATTU, TO BRINDAVANAM RESORTS, KONDIMIYALA VILLAGE | BY ROAD |
| | 11:40 HOURS | ARR | BRINDAVAN RESORTS & RESERVE | |
| | 12:00 HOURS | -- | ATTENDS PRIVATE PROGRMME IN BRIDAVANAM RESORTS | |
| | 13:00 HOURS | DEP | BRINDAVAN RESORTS TO HELIPAD, JNTU KONDAGATTU | BY ROAD |
| | 13:05 HOURS | ARR | HELIPAD, JNTU KONDAGATTU | |
| | 13:10 HOURS | DEP | HELIPAD, JNTU KONDAGATTU TO BEGUMPET AIRPORT | BY CHOPPER |
| | 14:00 HOURS | ARR | BEGUMPET AIRPORT | |
| | 14:05 HOURS | DEP | BEGUMPET AIRPORT TO MADHAPUR RESIDENCE | BY ROAD |
| | 14:30 HOURS | ARR | MADHAPUR RESIDENCE & RESERVE | |

FURTHER PROGRAMME FOLLOWS

కరీంనగర్ మహా : కొండగట్టు అంజన్న భక్తులకు మాట ఇచ్చారు. అనుకున్నట్లే నిధులు సాధించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి దాదాపు 35.19 కోట్లు సత్రం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. తన చేతుల మీదుగా కొండగట్టు అంజన్న క్షేత్రంలో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు ఈనెల మూడో తేదీన పర్యటించనున్నారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. కొండగట్టు ఆంజనేయ స్వామి అంటే ఏనలేని భక్తి.. ప్రత్యేక అనుబంధం ఉంది. తనకు పునర్జన్మ ఇచ్చిన దేవుడు అంజన్న స్వామి అని నిత్యం చెబుతుంటారు.. అంతటి మహాద్భుతమైన స్వామి వారి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నారు. పవన్ కళ్యాణ్ పర్యటన ఖరారు కావడంతో యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమై ఉంది. పవన్ కళ్యాణ్ అభిమానులు వేల సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది. వీటిని దృష్టిలో ఉంచుకొని పోలీస్ అధికారులు ప్రత్యేక భద్రత చర్యలు చేపడుతున్నారు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి**

పవన్ కళ్యాణ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టుకు జనవరి మూడో తేదీన కొండగట్టుకు రానున్నారు. ఈసందర్భంగా ఆయన ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. మార్గశిర పౌర్ణమి వంటి పవిత్రమైన రోజున తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో చేపట్టనున్న ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. టీటీడీ నిధులతో సుమారు రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. 100 గదుల అత్యాధునిక సత్రం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నారు. ఒకేసారి 2,000 మంది భక్తులు హనుమాన్ దీక్షను విరమించేలా భారీ మండపాన్ని నిర్మించనున్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక వసతి కోసం సత్రం నిర్మాణం చేపడుతున్నారు. గతంలో పవన్ కళ్యాణ్ కొండగట్టు పర్యటన వచ్చిన సందర్భంగా భక్తులు ప్రజలు ఆంజనేయ స్వామి మాలదారులకు ఉపయోగపడేలా ఒక పెద్ద సత్రం నిర్మించాలని కోరారు. హనుమాన్ మాల విరమణ చేసే భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు. అప్పుడు పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు. దీంతో పవన్ కళ్యాణ్ ఈ విషయంపై ప్రత్యేక దృష్టిసారించి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించారు. ఆయన సిఫార్సు మేరకు పవన్ కళ్యాణ్ తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి 35 కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. దీంతో ఈ నెల మూడున పవన్ కళ్యాణ్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు మౌలిక వసతులు, భక్తుల సౌకర్యాలను మరింత మెరుగుపరచనున్నాయి.

**ఆంజనేయ స్వామి అంటే కొండంత భక్తి..**

కొండగట్టు అంజనేయ స్వామి అంటే పవన్ కళ్యాణ్ కు కొండంత భక్తి భావం ప్రేమ ఆత్మీయ అనుబంధం ఉంది. ఈ నేపథ్యంలో ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. గతంలో ఏపీ రాజకీయాలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నట్లు పవన్ కళ్యాణ్ కొండగట్టు వేదికగా ప్రకటించారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ కొండగట్టు అంజన్న ఆలయానికి వస్తుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. పవన్ కళ్యాణ్ రాకతో కొండగట్టు ప్రాంతంలో భక్తులు, ఆయన అభిమా నుల భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు పోలీస్ అధికారులు పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేసేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కొండగట్టు ఆలయ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ చొరవ చూపడంపై కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజలు, హనుమాన్ భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొండగట్టుకు ఇక మహర్దశ వచ్చిందని సంబరపడుతున్నారు.

## చామనపల్లిలో పులి సంచారంపై కేంద్ర మంత్రి ఆరా

**కరీంనగర్ డీఎఫ్ఓ కు ఫోన్**

**పులి సంచారం నిజమేనని చెప్పిన డీఎఫ్ఓ**

**ప్రజలు ధైర్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరిన బండి సంజయ్**



కరీంనగర్ మహా : కరీంనగర్ మండలంలోని చామనపల్లి పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి(టైగర్) సంచరిస్తున్నట్లు జాడలు కన్పించడంతో ఆ ప్రాంత ప్రజల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ డీఎఫ్ఓ బాలామణికి ఈరోజు సాయంత్రం ఫోన్ చేశారు. పులి సంచారంపై ఆరా తీశారు. గత మూడు రోజులుగా టైగర్ వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు తమకు సమాచారం అందిందని ఈ సందర్భంగా బాలామణి తెలిపారు. ఈరోజు చామనపల్లిలో పులి సంచరించినట్లు ఆనవాళ్లు కన్పించాయని చెప్పారు. స్థానిక పోలీసులు, అధికారుల సహకారంతో స్థానిక ప్రజలెవరూ ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దారితప్పి పులి జన సంచారంలోకి వచ్చిందని, జన్నారం కవ్వాల్ ఫారెస్టుకు తిరిగి వెళ్లే దాకా ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పులిని అడవిలో సేఫ్ గా వెళ్లేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు.

## పోలీసుల సూచనలు

ఆదిలాబాద్ మహా: జిల్లా ప్రజలు 31 డిసెంబర్ రాత్రి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. పోలీసులు సూచనలను పాటించాలని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. నిబంధనలకు లోబడి,ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా వేడుకలను నిర్వహించుకోవాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా జిల్లా పోలీసు వ్యవస్థ పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 30 డ్రంకెన్ డ్రైవ్ చెక్పోస్టులు, ముఖ్యంగా పట్టణంలో 15 చెక్పోస్టులను ఏర్పాటు చేసి తాగి నడిపే వారి వాహనాలు సీజ్ చేస్తూ, వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, స్పీడ్ రేసింగ్ లాంటివి చట్ట విరుద్ధమని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే వారితోపాటు వారి తల్లిదండ్రులపై కేసులు తప్పవని హెచ్చరించారు. డీజే లకు అనుమతులు లేవని, రోడ్లపై కేక్ కటింగ్ లు చేస్తూ న్యూసెన్స్ చేసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సౌండ్ బాక్స్ లు, మైక్ సిస్టంలతో వేడుకలను నిర్వహించేవారు ఖచ్చితంగా పోలీస్ అనుమతులను తీసుకోవాల్సిందని సూచించారు. అనుమతులు లేనిదే ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఈవెంట్లు, ప్రోగ్రాములు నిర్వహించరాదన్నారు.. జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని తెలిపారు. ఎలాంటి ప్రైవేటు ఈవెంట్లను నిర్వహించాలన్న ఎక్సైజ్ శాఖ పోలీస్ శాఖ అనుమతులను తీసుకోవాలని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో టపాకాయలు వెలిగించరాదని తెలిపారు.

## విద్యార్థులకు ఉపయోగపడే పెన్నులు పెన్సిల్ దుప్పట్లు ఇవ్వండి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి (డిసెంబర్ 30 మహా పత్రిక ) నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నా కోసం కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వారు బొకేలు, పుష్ప గుచ్చాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ హనుమంత రావు పిలుపు నిచ్చారు...

నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు బొకేలు,శాలువాలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, దుప్పట్లు ఇతర సామగ్రి ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పేద పిల్లలకు విద్యా సామాగ్రి ఇవ్వడం ద్వారా పిల్లల చదువుకు ఉపయోగ పడుతాయని, చలి కాలం దుప్పట్లు అందిచడం వలన వారి ఆరోగ్యరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు.

## మతసామరస్యానికి ప్రతీక..

**వెంకటేశ్వర ఆలయంలో ముస్లిం మైనార్టీ నేత ఎంఏ సమద్ ప్రత్యేక పూజలు**



కరీంనగర్ మహా : వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ మంగళవారం..మత సామరస్యానికి ప్రతీక గా ఒక అరుదైన సన్నివేశం ఆవిష్కృతమైంది. దీనికి ఇంతటి ప్రాధాన్యత ఎందుకంటే ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన నేత ఎంఏ సమద్ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి పూర్వకంగా పూజలు చేశారు. ఈ సన్నివేశం మత సామరస్యానికి, సౌభ్రాతృత్వానికి ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం మోక్ష ప్రాప్తికి దారి తీస్తుందనే నమ్మకంతో రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్న నేపథ్యంలో ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన నేత ఈ ప్రత్యేక పూజలు చేయడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఈ సందర్భంగా ఎంఏ సమద్ మాట్లాడుతూ, "దేవుడు ఒక్కడే, మతాలు వేరైనా భక్తి ఒక్కటే. వెంకటేశ్వర స్వామిపై నాకున్న భక్తి కారణంగా ఈ పూజలు నిర్వహించాను" అని తెలిపారు. ఇటీవల మహాత్మానగర్లో జరిగిన అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలోనూ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించానని చెప్పారు. హిందువులకు సంబంధించిన అన్ని పండుగల్లోనూ మత సామరస్యానికి ప్రతీకగా



# జర్నలిస్టుల సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించండి

**ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు TUWJ (H-143) వినతి**

యాదగిరిగుట్ట డిసెంబర్ 30 మహా పత్రిక : 252 జీవో సవరణకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయియ్యకు మంగళవారం TUWJ (H143) యూనియన్ నాయకులు వినతి పత్రం అందించారు. జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇప్పించాలన్న విజ్ఞప్తికి సానుకూలంగా ప్రభుత్వ విప్ అయిలయ్య స్పందించారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో వారి తరపున గళం వినిపించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు TUWJ (H143) యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. యాదగిరిగుట్టలోని ఆయన నివాసంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణల ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు విప్ అయిలయ్యను కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించారు.

**జీవో 252 సవరణపై ప్రధాన విజ్ఞప్తి**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 వల్ల రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13 వేల మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోయే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న నిబంధనల ప్రకారమే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసేలా జీవోను సవరించాలని కోరారు. ముఖ్యంగా ఫీల్డ్ జర్నలిస్టులతో పాటు డెస్క్ జర్నలిస్టులకు కూడా ఒకే రకమైన కార్డులు ఇవ్వాలని, అక్రిడిటేషన్ల జారీలో విధిస్తున్న కోతలను వెంటనే తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు.

**ఇళ్ల స్థలాల అంశంపై చర్చ**

ఆలేరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసినప్పటికీ, ఇప్పటివరకు స్థలాలను చూపించలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

**సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్**

జర్నలిస్టుల విన్నపాలపై ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే బొమ్మలరామారం మండల విలేకరులకు స్థలాలు కేటాయించామని, మిగతా మండలాల జర్నలిస్టులకు కూడా త్వరలోనే స్థలాల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. అలాగే జీవో 252 సవరణ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అసెంబ్లీ వేదికగా జర్నలిస్టుల సమస్యలపై ఖచ్చితంగా గళం వినిపిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బూడిద శ్రీహరి ఆంధ్రజ్యోతి, కేతావత్ తిరుపతి నాయక్ మన తెలంగాణ, సొల్లేటి గోవర్ధనాచారి విజయ క్రాంతి, చెన్నరాజు శేఖర్ ప్రజాపక్షం, బబ్బూరి గిరి గౌడ్, బబ్బూరి రంజిత్, చిన్నం బాలరాజు, పాండురాజు కమలాకర్, బానోతు చక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట డిసెంబర్ 30 మహా పత్రిక : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రముఖ పుణ్యక్షేత్రంలో వైకుంఠ ఏకాదశి వేడుకల్లో, దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం 5:30 నిమిషాలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఉత్తర ద్వారం గుండా దర్శనం ఇవ్వగా మంత్రి ప్రభుత్వ విప్పు బోనగిరి ఎంపీ ,భక్తులందరితో కలసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రతిష్టామూర్తులను దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేయాగ ఆలయ అధికారులు లడ్డుప్రసాదం స్వామి చిత్రపటాన్ని అందజేశారు.



# మహిళా సంఘం భవన నిర్మాణ స్థల పరిశీలన

వలిగొండ డిసెంబర్ 30 మహా న్యూస్ : వలిగొండ మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ ఆలకుంట్ల శోభా రాజు అధ్యక్షతన మంగళవారం గ్రామంలో నూతన మహిళా సంఘం భవన నిర్మాణం గురించి స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు వివోఏ వివో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రక్రియ

# వేగవంతం చేయాలి

**- మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల, మహా : మంచిర్యాల జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో గల వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ వలియత్ అలీలతో కలిసి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులతో వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని తెలిపారు. వార్డులలో నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మంచి ప్రాంతాలను గుర్తించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించి ఉండకుండా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. 1



జనవరి 2026 నాడు పోలింగ్ కేంద్రాల వారీగా ముసాయిదా జాబితా తయారు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల పనులను త్వరగా పూర్తి చేయాలని, వేసవిలో త్రాగునీటికి సమస్య రాకుండా నిరంతరం ప్రతి నివాసానికి త్రాగునీరు అందించేందుకు ముందస్తు కార్యచరణ రూపొందించాలని తెలిపారు. పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని, సంబంధిత అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణగిరి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



భువనగిరి డిసెంబర్ 30 మహా పత్రిక : ముక్కోటి వైకుంఠ ఏకాదశీ పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం స్వర్ణగిరి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఉత్తర ధ్వారాం గుండా నేడు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు బీర్ల అయిలయ్యకు ప్రత్యేక స్వాగతం పలికి ఆలయంలోకి స్వాగతించారు.ముందుగా జల నారాయణ స్వామిని కోనేటి లో దర్శించుకున్నారు. ఆ తర్వాత ఉత్తర ధ్వారం నుండి ఆలయంలోకి ప్రవేశించి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు, స్వామి వారి చిత్రపటం తో పాటు లడ్డు ప్రసాదం అందజేశారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో మహిళా కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బండ్రు శోభారాణి కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# పనిప్రదేశాల్లో మహిళల రక్షణే ధ్యేయం

**: అడిషనల్ కలెక్టర్ కే.సీతారామారావు**

సూర్యాపేట జిల్లా మహా : స్త్రీలను పనిచేసే ప్రదేశాల్లో గౌరవించడం మన సంప్రదాయం అని అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. మంగళ వారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణ, నిషేధము మరియు పరిష్కార చట్టంపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం పి ఓ ఎస్ హెచ్ ఆక్ట్ 2013 సందర్భంగా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనిచేసే చోట మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం మరియు వారి గౌరవానికి భంగం కలగకుండా చూడటం ప్రతి సంస్థ బాధ్యత అని అన్నారు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న మహిళలు తమ హక్కుల పట్ల, చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐ సిసి): 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది ఉన్న ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలు ఏదైనా వేధింపులకు గురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని కోరారు. చట్టపరమైన రక్షణ: 2013 చట్టం ప్రకారం వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని, మహిళలకు పని ప్రదేశాల్లో ఆత్మగౌరవంతో కూడిన వాతావరణాన్ని అందించడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశమని వివరించారు.తదుపరి పి ఓ ఎస్ హెచ్ యాక్ట్ 2013 చట్టం కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఈవో శిరీష మాట్లాడుతూ మహిళ ఉద్యోగుల పట్ల గౌరవంగా ఉండాలని మహిళలను తక్కువగా, చులకనగా చూడటం, సైగలు చేయటం, అసభ్యకరంగా తాకటం, సెల్ ఫోన్లో అసభ్య మేసెజ్ లు పంపిస్తే ఇబ్బంది పడకుండా మానసికంగా లోపల కుమిలిపోకుండా ధైర్యంగా కమిటీ ముందుకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, అట్టి ఫిర్యాదులను స్వీకరించి రహస్యంగా దర్యాప్తు జరిపించి బాధితులకు న్యాయం చేయటం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, కమిటీ సభ్యులు దయానంద రాణి, శంకర్ నాయక్, జిల్లా ట్రెజరీ అధికారి రవికుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, టీఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ దున్న శ్యామ్, కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..




# హైడ్రాధికారి దౌర్జన్యాలు శృతిమించాయి..!

**రైతు పొలం కబ్జాకు ప్రయత్నం.. వరద నీరు పార కుండా కాలువకు అడ్డుకట్ట.**
**హైడ్రాధికారి ఫిర్యాదుతో రైతులను వేధిస్తున్న పోలీసులు?.**
**మా భూమిని వదిలే ప్రసక్తి లేదు**
**రైతు కటికల రాములు కుటుంబం కంటతడి..**

రాజేంద్రనగర్ మహా: హైడ్రాధికారి దౌర్జన్యాలు శృతిమించాయి. చెప్పినట్టు వినకపోతే ఇంతే సంగతులు అంటు, నీరు పారే వరద కాలువను తవ్వి తన వ్యవసాయ పొలంలోకి మట్టిని మళ్ళించాడు. బోలేమని చెరువు నుంచి వరద కాలువల ద్వారా చౌదరిగూడ చెరువులోకి పారే వరద కాలువను సైతం మూసివేసి, వ్యవసాయం చేసుకునే మాలాంటి సామాన్య రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నాడు. హైడ్రా అధికారి చేష్టలకు నివ్వరపోయిన రైతులు లబోదిబోమంటూ మీడియాను ఆశ్రయించారు.

**25 సంవత్సరాల క్రితం భూమిని కొన్న రైతులు...**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం, చౌదరిగూడ రెవెన్యూ పరిధిలో ఓ హైడ్రాధికారి వ్యవసాయ క్షేత్రం ఉంది. దాని పక్కనే కటికల రాములు, నరసింహ్మ, సర్వేనెంబర్ 146లో అన్నదమ్ములకు ఒక ఎకరా మూడు గుంటల పొలం 25 సంవత్సరాల క్రితమే కొన్నారు. రైతు కోన్న పది సంవత్సరాల తర్వాత హైడ్రా అధికారి పక్కనే భూమిని కొనుగోలు చేశాడు. రైతు భూమి కూడా తనదే అంటూ బెదిరిస్తూ దబాయిస్తూ సర్వే చేయించుకుంటున్నాడు. హైడ్రాధికారి తన పోలాన్ని వదిలి రైతు పొలాన్ని సర్వే చేస్తున్నాడని రైతు కటికల రాములు, నరసింహులు ఆరోపించారు. వరద కాలువ పక్కనే రైతు నరసింహ కుటుంబ సభ్యుల వ్యవసాయ భూమి ఉంది. వ్యవసాయ భూమికి వెళ్లకుండా వరద కాలువను లోతుగా తవ్వి మట్టిని తన వ్యవసాయ క్షేత్రంలో నింపాడు. రైతులు పొలానికి వెళ్లడానికి వీలు లేకుండా వరద కాలువను లోతుగా తోవడంతో పొలానికి వెళ్లడానికి రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. హైడ్రాధికారి కావాలనే వ్యవసాయం చేసుకునే తమలాంటి సామాన్య రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఆయన పక్కనే ఉన్న తమ పోలం సర్వేనెంబర్ 146 ఒక ఎకరా మూడు గుంటల భూమిని చదును చేస్తూ అడ్డొచ్చిన పైప్ లైన్లు తొలగించాడు. స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చిన తమనే ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సర్వే పేరుతో సర్వేయర్లను పిలిపించి కాలయాపన చేస్తున్నాడు. తమను ఇబ్బంది పెట్టాలని ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాడని రైతులు ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించండి హైడ్రాధికారి తమలాంటి సామాన్య రైతును ఇలా సతాయిస్తే పురుగుల మందు తాగి చస్తామని హెచ్చరించారు. భూవివాదంలో పోలీసులు తల దూర్చడం ఏంటా అని పలువురు మండిపడుతున్నారు.







## చేవెళ్లలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు**
**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా: చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎస్ఎస్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ సందర్భంగా చేవెళ్లలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం ఎస్ఎఫ్ఐ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... 1970లో కేరళలోని త్రివేంద్రంలో ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఏర్పడిందని అధ్యయనం, పోరాటం నినాదంతో ముందుకెళ్తుందని అన్నారు. చదువుతూ పోరాడు.. చదువుకై పోరాడు అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ విద్యారంగ, విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. గత 56 సంవత్సరాల నుంచి విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాల నిర్వహిస్తూ దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందని అన్నారు. ఎన్నికలు జరిగినా ఎస్ఎఫ్ఐ గెలవడం అందుకు నిదర్శనమని అన్నారు విద్యార్థుల సమస్యలపై స్కాలర్షిప్స్ ఫీజు నెంబర్స్మెంట్స్ ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉన్నటువంటి సమస్యలపై ఎస్ఎఫ్ఐ అనేక పోరాట నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్షుడు ఇర్ఫాన్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల ఉపాధ్యక్షులు ఎండి ఇర్ఫాన్, సహాయ కార్యదర్శి మణికంఠ, పవన్, ఆకాష్, శ్రీహరి, బన్నీ ,సన్నీ ,జై గౌడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వృధాగా మిషన్ భగీరథ నీరు

ఆమనగల్లు,మహా: ఆమనగల్లు మండలం పోలేపల్లి గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ పగలడంతో నీరు వృధాగా పోతుంది. పోలేపల్లి గ్రామానికి చెందిన కర్నాటి కృష్ణారెడ్డి వ్యవసాయ పొలంలో మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ పగిలి, నీరు వృధాగా పోతున్నట్లు అధికారులకు అనేక మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని మాజీ ఎంపీటీసీ కుమార్ ఆరోపించారు. వృధాగా పోతున్న నీరు దాదాపుగా మూడు ఎకరాల పొలంలో ఎండిపోయి ఉన్నట్లు, సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు...

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, శివకుమార్**

రాజేంద్రనగర్ మహా ; శంషాబాద్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య మహాసభ ఏర్పాటు చేయాలనీ ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లాసహాయకార్యదర్శిశివకుమార్,విద్యార్థులతోకలిసి మంగళవారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఏఐఎస్ఎఫ్కు భారతదేశంలో ఘనమైన పోరాట చరిత్ర ఉందన్నారు. ఉత్తర ప్రదేశ్లోని లక్నో నగరంలో 1936ఆగస్టు 12న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించింది.బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఈ దేశం నుంచి తరిమికొట్టింది యువతీ, యువకుల్లో దేశభక్తిని మెండుగా నింపింది. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యనంతరం శాస్త్రీయ విద్యావిధాన అమలు కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, స్కాలర్షిప్, మంజూరుకు,కాస్మోటిక్ చార్జీల పెంపు,మౌలిక సదుపాయాలకల్పన తదితర అంశాలపైనిరంతరం పోరాటాలు చేస్తూ.విద్యార్థుల సమస్యల పట్ల దూసుకుపోతుంది..

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు..

- ఉత్తర ద్వార దర్శనం కోసం ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు



మొయినాబాద్ మహా: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని మొయినాబాద్ ప్రాంత ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకోని మంగళవారం మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి లోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కనకమామిడి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలో భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ఉత్తర ద్వారా దర్శనం చేయించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం, గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్, గ్రామ సర్పంచ్ శ్రీదివ్య మురళీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ లావణ్య హరి,వార్డు సభ్యులు ఆలూరు మహేష్ యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు మాదాపురం శ్రీకాంత్, మున్సిపల్ అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ మహా; వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం సాయంత్రం మామునూరులోని ఖిలా వరంగల్ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సంబంధిత రికార్డులు, వంటగది, స్టోర్ రూమ్, భోజన నిర్వహణ విధానం తో పాటు భోజనం నాణ్యతను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో సన్నిహితంగా ముచ్చటించి, వారి వివిధ సబ్జెక్టుల లోని పఠన సామర్థ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి, క్రమశిక్షణతో ముందుకు సాగి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ శ్రీనాథ్ దాతగా అందించిన 40 దుప్పట్లను (బ్లాంకెట్లు) జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సేవాభావాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పుష్పలత, వర్ధన్నపేట మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్, డి.సి.ఓ సరిత, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మణికొండ ఎంపిపిఎస్ పాఠశాలకు ఐడిబిఐ బ్యాంకు సహకారంతో లక్ష రూపాయల ఫర్నిచర్ విరాళంగా అందచేత



గండిపేట,మహా: మణికొండ వీకర్ సెక్షన్ గ్రూప్‌లోని MPPS పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా IDBI బ్యాంక్ వారు తమ సామాజిక బాధ్యతలో భాగంగా పాఠశాల అభివృద్ధికి సుమారు ఒక లక్ష రూపాయల విలువైన వస్తువులు కంప్యూటర్ టేబుల్స్,లైబ్రరీ రాక్స్, ఆఫీస్ టేబుల్స్ మరియు కుర్చీలు వంటివి విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీటి వల్ల విద్యార్థులకు పరీక్షల నిర్వహణతో పాటు ఇతర విద్యా కార్యకలాపాలు సులభతరం అవ్వటానికి తోడ్పడతాయన్నారు. విద్యార్థులు కూడా వీటిని ఉపయోగించుకొని నాణ్యమైన విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమానికి IDBI బ్యాంక్ ప్రాంతీయ కోఆర్డినేటర్ విశ్వనాథ్ ప్రభు, బ్యాంక్ మేనేజర్ జయకుమార్, అఖిలేష్ మరియు జై సింగ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ గారు, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జింక మాంసాన్ని అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఎస్ఓటి పోలీసులు

- పెబ్బేరు నుంచి జింకను తెచ్చి. వదించి. జింక తోలు, తల అమ్మకం...
- 800 రూపాయలకు కిలో చొప్పన జింక మాంసం విక్రయం



రాజేంద్రనగర్ మహా ; రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జింక మాంసం కలకలం రేపింది. సులేమాన్ నగర్ లో ఓ చికెన్ షాప్ లో మహమ్మద్ ఇర్ఫాన్ ఉద్దీన్ అనే వ్యక్తి జింక మాంసం అమ్ముతున్నడుని సమాచారం రావడంతో మంగళవారం రాజేంద్రనగర్ ఎస్వోటీ పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. అతనివద్ద నుంచి 15 కిలోల జింక మాంసం , జింక తోలు , తల, తో పాటు 3,500 నగదు స్వాధీనం పెబ్బేరు నుంచి 31 సందర్భంగా నగరానికి తెచ్చి ఇక్కడే వధించాడు. 800 రూపాయలకు కిలో చొప్పున విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుని అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు.







## • వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

గండిపేట,మహా: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గండిపేట మండలంలోని ఆలయ ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తి స్వామివారిని దర్శించుకుంటున్నారు.రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సోమవారం తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుమలలో ఈ పవిత్రమైన రోజు స్వామిని ఉత్తర ద్వారం ద్వారా స్వామినీ దర్శించుకుంటే మోక్షం సిద్ధిస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకమని ఈ సందర్భంగా తెలిపారు.



## టాస్క్ సిఓఓ రాఘవేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్

ఆమనగల్లు, మహా: ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి నూతన సర్పంచ్ న్యాలపట్ల నరేందర్ రెడ్డి మంగళవారం టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేందర్ రెడ్డి ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల మనలను పొందాలని ఈ సందర్భంగా సర్పంచ్ నరేందర్ రెడ్డికీ సూచించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అండేకర్ రాజశేఖర్ సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, సుధాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి,కార్తీక్ రెడ్డి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు సొలిసిటర్ జనరల్ కమేడలకు సన్మానం

ఆమనగల్లు,మహా: సుప్రీంకోర్టులో అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎసీ)గా నియమితులైన సీనియర్ న్యాయవాది, రాజ్యసభమాజీ సభ్యుడు, టీడీపీ సీనియర్ నేత కనకమేడల రవీంద్ర కుమార్ ను మంగళవారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాసంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి అండే కార్యాదిలాల్ ఆధ్వర్యంలో న్యాయ వాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు కలసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. తెలుగు రాష్ట్రాల నుంచి సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం రవీంద్ర కుమార్ కు అవకాశం కల్పించడం గొప్ప విషయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు జమీల్ అహ్మద్, జగన్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, శిరీష్, విజయ్ కుమార్ గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు అర్థం నరసింహ, కండె సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# నాగోబా జాతర కు వేళాయె..




- ఏర్పాట్లపై సమన్వయ సమావేశం
- హాజరైన కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీవో
- ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం
- త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం

ఆదిలాబాద్ మహా: లక్షలాదిగా భక్తులు తరలివచ్చే చారిత్రక కేస్లాపూర్ నాగోబా జాతరను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.మంగళవారం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని నాగోబా దేవాలయం దర్బార్ సమావేశ మందిరంలో జాతర ముందస్తు ఏర్పాట్లపై ఎస్పీ తో పాటు అధికారులతో కలిసి ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. 2026 జనవరి 18న మహా పూజతో జాతర ప్రారంభమవుతుందని తెలిపారు. పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. తదుపరి సమీక్షా సమావేశంలోగా ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో హైమాస్ట్ విద్యుత్ దీపాలు అమర్చాలని, ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్లు, తాగునీటి సౌకర్యం, టాయిలెట్లు, అత్యవసర వసతులకు సంబంధించిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, నాగోబా జాతరకు వచ్చే గిరిజనులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామన్నారు. మన రాష్ట్రంతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా వస్తున్నందున ట్రాఫిక్ అంతరాయం కలగకుండా బారికేడ్లు, గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివరించారు.ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మట్ మాట్లాడుతూ, ముత్నూరు, హార్కాపూర్ తదితర రహదారులను సరి చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు కలెక్టర్, ఎస్పీ, పీఓలు నాగోబాను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర ప్రాంగణం, దర్బార్, కోనేరు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, శిక్షణ ఐపీఎస్ రాహుల్ పంత్, ఆలయ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.








# గత 17ఏళ్లలో అత్యంత భారీ నిడివి గల బాలీవుడ్ చిత్రమిదే!

ఒకప్పుడు నిడివి ఎక్కువ ఉన్న చిత్రాలు చాలా అరుదుగా వచ్చేవి. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దర్శకుల విజన్‌కు సరికొత్త సాంకేతికత తోడవడంతో సినిమాల నిడివి పెరగడంతో పాటు రెండు, మూడు భాగాలుగానూ వస్తున్నాయి. ఇలా ఇప్పుడు బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారిన మరో చిత్రం 'ధురంధర్'. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా ఆదిత్య ధర్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్ డిసెంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా సెన్సార్ పూర్తవగా ఈ సినిమాకు A సర్టిఫికెట్ వచ్చింది. అంతేకాదు, మితిమీరిన హింసాత్మక సన్నివేశాలు ఉండటంతో 18+ మాత్రమే a సీబీఎఫ్‌సీ పేర్కొంది. ఇక ఈ మూవీ నిడివి అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. దీని రన్‌టైమ్ 3.34 గంటలుగా నిర్ణయించారు. భారతీయ సినీ చరిత్రలో అత్యధిక నిడివి గల చిత్రాల జాబితాలో ఇప్పుడు 'ధురంధర్' కూడా వచ్చి చేరింది. ఇక బాలీవుడ్‌లో 17ఏళ్ల తర్వాత ఈ స్థాయి నిడివితో వస్తున్న మూవీ ఇదే కావడం గమనార్హం. 2008లో హృతిక్ రోషన్ నటించిన 'జోధా అక్బర్' (3.50గంటలు) తర్వాత మరే హిందీ చిత్రం ఇంత నిడివితో రాలేదు. ఇటీవల 'పుష్ప2' 3.21 గంటల నిడివితో విడుదలైన సంగతి తెలిసిందే. ఇక కథ విషయానికొస్తే, 1999లో జరిగిన IC-814 విమాన హైజాక్, 2001 భారత పార్లమెంటు దాడుల నేపథ్యంలో ఈ చిత్రం సాగుతుంది. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక శక్తివంతమైన ఉగ్రవాద నెట్‌వర్క్‌ను అంతం చేయడానికి, భారత ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ అజయ్ సన్యాల్ (మాధవన్) ఓ మిషన్‌ను రూపొందిస్తారు. దీని కోసం పంజాబ్‌కు చెందిన ఒక 20 ఏళ్ల యువకుడిని (రణ్‌వీర్ సింగ్) ఎంచుకుంటాడు. పగతో నేరం చేసి జైలు జీవితాన్ని గడుపుతున్న ఆ యువకుడు రంగంలోకి దిగిన తర్వాత ఏం జరిగింది? ఆ యువకుడు ఎలాంటి పోరాటం చేశాడు?కరాచీలోని అండర్‌వరల్డ్ మాఫియాను ఆ యువకుడు ఎలా అంతం చేశాడు? ఈ క్రమంలో అతడికి ఎదురైన పరిస్థితులు ఏంటి? అన్నది చిత్ర కథ. మరోవైపు ఈ సినిమా మేజర్ మోహిత్ శర్మ జీవితం ఆధారంగా తెరకెక్కిందంటూ వస్తోన్న వార్తలపై దర్శకుడు తాజాగా స్పష్టతనిచ్చారు. ''ఇది ఎవరి బయోపిక్ కాదు. భవిష్యత్తులో మోహిత్ శర్మపై బయోపిక్ తీస్తే వారి కుటుంబసభ్యుల అనుమతి తీసుకొని అధికారికంగా ప్రకటిస్తాను. దేశం కోసం ఆయన చేసిన త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేం. ఆ బయోపిక్‌ను గౌరవంగా రూపొందిస్తా. 'ధురంధర్'లో ఆయన గురించి చూపించలేదు'' అని స్పష్టంచేశారు. అయితే, మోహిత్ శర్మ తల్లిదండ్రులు ఇదే విషయంలో దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సినిమాను తమకు ప్రత్యేకంగా చూపించాలని, అప్పటివరకు విడుదలను నిలిపివేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. దీంతో దిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఎఫ్‌సీ ఈ సినిమాను పునః పరిశీలించి, మోహిత్‌శర్మ జీవిత కథతో ఈ సినిమాకు సంబంధం లేదని తెలిపింది.

# పెళ్లి తర్వాత సెట్స్‌లో సమంత సందడి..



తన వివాహమైన ఐదో రోజే సినిమా సెట్స్‌లో అడుగుపెట్టారు సమంత. స్వీయ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న 'మా ఇంటి బంగారం' షూటింగ్‌లో శుక్రవారం పాల్గొన్నారు. సంబంధిత ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో ఈ మూవీ డైరెక్టర్ నందిని రెడ్డి తదితరులున్నారు. 'డెడికేషన్ అంటే ఇదీ' అంటూ అభిమానులు సమంతను కొనియాడుతున్నారు. ఇంతకుముందు.. కీర్తి సురేశ్ కూడా పెళ్లైన కొన్ని రోజుల్లోనే 'బేబీ జాన్' మూవీ ప్రమోషన్స్‌కు వెళ్లిన సంగతి తెలిసిందే. మోడ్రన్ దుస్తులు, మెడలో పసుపు తాడుతో కీర్తి అందరినీ ఆకట్టుకున్నారు. సమంత- దర్శకుడు రాజ్ నిడిమోరు ఈ నెల 1న వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత.. తన సినిమాని వీలైనంత వేగంగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో సమంత ఉన్నట్టు అర్థమవుతోంది. సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవీ పిక్చర్స్‌పై ఆమె నిర్మిస్తున్న రెండో చిత్రమిది. రాజ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.



# యశ్ 'టాక్సిక్'లో కియారా ఇలా.. ఫస్ట్ లుక్ రిలీజ్

యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమాలోని కియారా అడ్వాణీ లుక్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. నదియా అనే పాత్రలో ఆమె నటిస్తున్నారని తెలిపింది. ఈ సినిమాలో మరో ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నట్లు ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కరీనా కపూర్, నయనతార, శ్రుతి హాసన్ తదితర పేర్లు తెరపైకి వచ్చాయి. వీరిలో ఎవరు నటిస్తున్నారన్న దానిపై స్పష్టత లేదు. కియారాను పరిచయం చేసినట్లే పోస్టర్లతోనే మిగతా హీరోయిన్ల వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు సమాచారం. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అందుకే 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనే ట్యాగ్‌లైన్ పెట్టామన్నారు. యశ్ 19వ చిత్రంగా 'టాక్సిక్' తెరకెక్కుతుంది. వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీయఫ్' తర్వాత యశ్ నటిస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'ది రాజా సాబ్'.. రెబల్ అప్‌డేట్ వచ్చేసింది

ప్రభాస్ అభిమానులకు 'ది రాజాసాబ్' గుడ్ న్యూస్ చెప్పింది. ఇందులోని ఫస్ట్ సింగిల్ విడుదల తేదీని ప్రకటించింది. ప్రభాస్ కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్'. భారీ అంచనాల మధ్య రానున్న ఈ మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా నిర్మాణసంస్థ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా నుంచి మొదటి పాట 'రెబల్ సాబ్'ను నవంబర్ 23న విడుదల చేయనున్నట్లు వెల్లడిస్తూ ఓ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. తాజాగా విడుదలైన పోస్టర్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్‌లో కనిపించి ఆకట్టుకుంటున్నారు. విజువల్ ట్రీట్‌గా ఈ పాట ఉండనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జనవరి 9న ఈ రాజాసాబ్ థియేటర్‌లలో సందడి చేయనున్నాడు.

